AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 148 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 07-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




దలైలామా భారత్ లో ఉండడం మా అదృష్టం



రఫేల్ యుద్ధ విమానాలపై చైనా దుష్ప్రచారం!

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను




- నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు, పథకాలపై ఆరా
- గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అని విమర్శ

చంద్రబాబుతో మాట్లాడాలన్న తన కోరిక వెల్లడి
విషయం తెలుసుకొని
స్వయంగా వీడియో కాల్ చేసిన సీఎం

శ్రీమహావిష్ణువు దీవెనలతో అందరూ
సుఖసంతోషాలతో ఉండాలి

కృష్ణ ఆరోగ్య పరిస్థితిపై
ఆరా తీసిన ముఖ్యమంత్రి

అన్ని విధాలా అండగా
ఉంటానని కుటుంబానికి భరోసా

క్యాన్సర్‌తో బాధపడుతున్న
టీడీపీ కార్యకర్త ఆకుల కృష్ణ

సీఎం ఫోన్‌తో సంతోషం
వ్యక్తం చేసిన కార్యకర్త

తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి
శుభాకాంక్షలు తెలిపిన
ఏపీ సీఎం చంద్రబాబు

అన్ని విధాలా అండగా ఉంటా

విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని
ప్రార్థిస్తున్నానన్న చంద్రబాబు

సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో
రాష్ట్రం శోభిల్లాలని అకాంక్షించిన సీఎం

# సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలి

**తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు**

**శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి**

**రాష్ట్రం శోభాయమానంగా విలసిల్లాలి**

అమరావతి: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి మిగతా 2లో



## టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాక్షసులా



⌘టీడీపీ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావును సీనియర్ హైకోర్టు అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అంబటి మురళీకృష్ణ, వనమా బాల వజ్రపు బాబు పరామర్శించారు. మిగతా 2లో

## ఉన్న ఆయుధాలన్నీ బైడెన్ ఉక్రెయిన్‌కు ఊడ్చిపెట్టేశారు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి వాషింగ్టన్, కీవ్‌కు ఆయుధ సాయం అందిస్తున్న విషయం తెలిసిందే.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి వాషింగ్టన్, కీవ్‌కు ఆయుధ సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్ కు మిగతా 2లో

## అమెరికా విశ్వసనీయ హామీ ఇస్తే తప్ప చర్చలకు అర్థం ఉండదు

అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు ఇరాన్ పలు షరతులు విధించింది.



అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు ఇరాన్ పలు షరతులు విధించింది. ఇజ్రాయెల్, అమెరికాల నుంచి భవిష్యత్తులో మిగతా 2లో

## రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదు



- స్వచ్ఛదనం-పచ్చదనంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్?
- రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేసీఆర్‌కు అన్న సీతక్క
- ప్రతిపక్ష నేత హోదా ఉన్న కేసీఆర్ చర్చకు రావాలని డిమాండ్
- బీఆర్ఎస్ చచ్చిపోయిందని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అర్థం కానట్లుందని మంత్రి సీతక్క అన్నారు. మిగతా 2లో

చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై
హైదరాబాద్‌లో సదస్సు

మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం
పెద్దపీట వేస్తోందన్న సీఎం

నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ
వదిలిపెట్టమని హెచ్చరిక

భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి
అండగా నిలుస్తున్నామని వెల్లడి

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.

వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి**

**మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి**

**దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం**

**అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం.**

రైతుల కోసం 18 నెలల్లో రూ. 1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు..



చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు .హైదరాబాద్‌లో "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన మిగతా 2లో

## పార్టీ ఎజెండా ముఖ్యం..

# అధికారమే లక్ష్యం

ఏడాదిన్నరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం
బీజేపీ అని ప్రజలు భావిస్తున్నారు
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తాం
నిత్యం ప్రజల మధ్యనే ఉంటా.. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతా



బీజేపీలో ఎలాంటి నిర్ణయమైనా సమష్టిగా చర్చించిన తర్వాతే తీసుకుంటామని, దాన్నిఅమలు చేసే బాధ్యత మాత్రమే రాష్ట్ర అధ్యక్షుడిపై ఉంటుందని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు చెప్పారు. సొంతంగా, మిగతా 2లో

## జీఎస్టీపై ఢిల్లీలో జరిగిన ఆర్థిక మంత్రుల కమిటీ సమావేశం



- రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కీలక ప్రతిపాదన చేసిన పయ్యావుల కేశవ్
- అనంతపురం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్
- రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారం పంచుకోవాలని సూచన

జీఎస్టీ ఎగవేతలను సమర్థంగా అరికట్టేందుకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, మిగతా 2లో

# 878 అడుగులు నీటి మట్టం ఉంది

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం లోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 6 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

వర్షాలు సకాలంలో కురవడంతో శ్రీశైలం జలాశయం లో 878 అడుగులు నీటి మట్టం ఉందన్నారు.



నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం లోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 6 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు మిగతా 2లో

# ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు

తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

రీజనల్ కో-ఆర్డినేటర్ కురుసాల కన్నబాబు. అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పాముల పుష్పా శ్రీవాణి, పీడిక రాజన్న దొర, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎవిశ్వాసరాయి కళావతి హాజరయ్యారు.

ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి.



పార్వతీపురం : తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రీజనల్ కో-ఆర్డినేటర్ కురుసాల కన్నబాబు. అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మిగతా 2లో

## ఉన్న ఆయుధాలన్నీ బైడెన్ ఉక్రెయిన్‌కు ఊడ్చిపెట్టేశారు

కొన్నిరకాల ఆయుధాల సరఫరాను నిలిపివేయాలని తాము నిర్ణయించుకున్నట్లు ఇటీవల అమెరికా వెల్లడించింది.తమ సొంత ఆయుధ నిల్వలను సమీక్షించిన అనంతరం అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెంటగాన్ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. జో బైడెన్ పాలనా కాలంలో దేశం గురించి ఆలోచించకుండా ఉక్రెయిన్‌కు విపరీతంగా ఆయుధాలు అందజేసి దేశాన్ని ఖాళీ చేశారని ఆరోపించారు. దేశ భద్రతకు సరిపడా ఆయుధాలు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని.. అందువల్లే కీవ్‌కు అందజేయాల్సిన ఆయుధ సామగ్రిపై కోత విధించినట్లు పేర్కొన్నారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించడానికి గత బైడెన్ ప్రభుత్వం అంగీకరించిందని.. అయితే, ఇటీవల తమ ఆయుధ నిల్వలను సమీక్షించిన అమెరికా రక్షణశాఖ కీవ్‌కు ఇస్తామని హామీ ఇచ్చిన ఆయుధాల నిల్వలు చాలా తక్కువగా ఉన్నట్లు గుర్తించిందని ట్రంప్ పేర్కొన్నారు. ఆయుధ కొరత ఏర్పడుతుందని అధికారులు ఆందోళన వ్యక్తంచేయడంతో ఉక్రెయిన్‌కు పంపాల్సిన పెండింగ్ షిప్‌మెంట్లను పంపించొద్దని నిర్ణయించినట్లు తెలిపారు.

## అమెరికా విశ్వసనీయ హామీ ఇస్తే తప్ప చర్చలకు అర్థం ఉండదు

ఎలాంటి దురాక్రమణలు ఉండకూడదని పేర్కొంది.భారత్‌లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఎలాహి ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.భవిష్యత్తులో ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్ ఎలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడకూడదని తెలిపారు. అలాంటి విశ్వసనీయమైన హామీ అగ్రరాజ్యం ఇస్తే తప్ప ఆ దేశంతో అణుఒప్పందంపై జరిగే చర్చలకు అర్థం ఉండదన్నారు. ఈక్రమంలోనే ఇటీవల అణుకేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేసిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' గురించి కూడా ప్రస్తావించారు. టెల్‌అవీవ్ వద్ద ఇంకా అణ్వాయుధాలు ఉన్నాయని, అయినా వారు అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయలేదన్నారు. అలాంటి దేశం అణ్వాయుధాలు కలిగిఉండకూడదనే నెపంతో మాపై దాడులు చేయడం సరికాదన్నారు.

## రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదు

అసెంబ్లీలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అని ఆమె స్పష్టం చేశారు.ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ చర్చకు రావాలని సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఇప్పటికే చచ్చిపోయిందని, కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలు కూడా అంగీకరించడం లేదని ఆమె అన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని కవిత ఒక ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క గుర్తు చేశారు. గతేడాది నాటిన మొక్కలు ఎన్ని బతికి ఉన్నాయో? పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. సచివాలయంలో స్వచ్ఛదనం- పచ్చదనంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్య కార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, ఈఎన్?సీ కృపాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు, డీపీఓలు, డీఆర్?డీఓలు, సీఈఓలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వచ్ఛదనం-పచ్చదనం కార్యాచరణ పై మంత్రి దిశానిర్దేశం చేశారు.

## జీఎస్టీపై ఢిల్లీలో జరిగిన ఆర్థిక మంత్రుల కమిటీ సమావేశం

సమాచార మార్పిడి అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. పన్ను ఎగవేతదారులను కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారాన్ని పంచుకోవాలని ఆయన కేంద్రానికి సూచించారు.దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించేందుకు వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కమిటీ శుక్రవారం ఢిల్లీలో సమావేశమైంది. ఈ ఉన్నత స్థాయి సమావేశానికి మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక రాష్ట్రానికి చెందిన జీఎస్టీ వివరాలు ఇతర రాష్ట్రాలకు తెలిస్తే పన్ను ఎగవేతలను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ తరఫున ఈ విధానాన్ని బలంగా ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.అనంతరం, రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు, పన్ను ఎగవేతలను నిరోధించడానికి తీసుకుంటున్న చర్యలపై పయ్యావుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏపీలో జీఎస్టీ అధికారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత యాప్ అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. దీని ద్వారా పన్ను ఎగవేతలను సమర్థంగా గుర్తిస్తున్నామని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

## చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా మమేకమయ్యే లక్ష్యంతో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తన నియోజకవర్గ పరిధిలోని స్టోన్ హౌస్ పేటలో పర్యటించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తోందని, వ్యవస్థలన్నీ క్రమంగా గాడిలో పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కోటంరెడ్డి నిన్న కూడా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నిన్న నెల్లూరు రూరల్ 34వ డివిజన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## పాత్రధారులు కాదు.. సూత్రధారులను కూడా అరెస్ట్ చేయాలి

గుంటూరు: టీడీపీ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వరరావును సీనియర్ హైకోర్టు అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అంబటి మురళీకృష్ణ, వనమా బాల వజ్రపు బాబు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నాగమల్లేశ్వరరావుపై టీడీపీ నేతల దాడి హేయమైన చర్య అని మండిపడ్డారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాక్షసులా వ్యవహరిస్తున్నారన్నారు. నాగమల్లేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉంది. ఈ దాడి వెనుక పాత్రధారులు కాదు.. సూత్రధారులను కూడా అరెస్టు చేయాలి. కూటమి ప్రభుత్వం అరాచకం తారా స్థాయికి చేరింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను పీకు తింటున్నారు" అని పొన్నవోలు మండిపడ్డారు. దాడికి సంబంధించిన సీసీ ఫుటేజ్ వచ్చింది కాబట్టి ఏం జరిగిందో అందరికీ తెలిసింది.

## రఫేల్ యుద్ధ విమానాలపై చైనా దుష్ప్రచారం!

తమ ప్రతిష్ఠాత్మక రఫేల్ యుద్ధ విమానాల అమ్మకాలను దెబ్బతీయడంతో పాటు, వాటి ప్రతిష్ఠకు భంగం కలిగించడానికి చైనా భారీస్థాయిలో 'దుష్ప్రచార' యుద్ధం చేస్తోందని ఫ్రాన్స్ సంచలన ఆరోపణలు చేసింది. వివిధ దేశాల్లోని చైనా రాయబార కార్యాలయాల్లో పనిచేసే రక్షణ రంగ ప్రతినిధులు ఈ ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నారని, రఫేల్ విమానాలను కొనుగోలు చేయవద్దని, వాటి స్థానంలో చైనా తయారీ జెట్లను ఎంచుకోవాలని ఇతర దేశాలను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఫ్రెంచ్ నిఘా వర్గాలు వెల్లడించాయి.ఈ దుష్ప్రచారంలో భాగంగా, గత మే నెలలో భారత్‌తో జరిగిన ఘర్షణలో మూడు రఫేల్ విమానాలతో సహా ఐదు భారత విమానాలను కూల్చివేశామని పాకిస్థాన్ చేసిన వాదనలను చైనా వాడుకుంటోందని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. అయితే, ఈ వాదనలను రఫేల్ తయారీ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్ సీఈఓ ఎరిక్ ట్రాపియర్ తీవ్రంగా ఖండించారు. అవన్నీ అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు.ఆన్‌లైన్‌లో కూడా ఈ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారని, రఫేల్ శిథిలాలని చూపిస్తూ మార్ఫింగ్ చేసిన ఫోటోలు, ఏఐ కంటెంట్, వెయ్యికి పైగా ఫేక్ సోషల్ మీడియా ఖాతాలతో చైనా టెక్నాలజీ గొప్పదనే భావనను వ్యాప్తి చేస్తున్నారని ఫ్రాన్స్ పేర్కొంది.

## దలైలామా భారత్ లో ఉండడం మా అదృష్టం

టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు.ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు.ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు."కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం.రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?మేం తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.అంతకుముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించారు. "44లక్షల మంది రైతులకు రూ.2,180 కోట్లతో బీమా చేశాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రూ.12వేలు ఇస్తున్నాం. రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశాం. చేయూత పథకం ద్వారా రూ. 17వేల కోట్లు పంపిణీ చేశాం. పేదలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం"అని చెప్పారు.పాకిస్తాన్‌పై యుద్ధాన్ని ఆకస్మికంగా ఎందుకు ఆపేశారో, అసలు ఆపిందెవరో దేశ ప్రజలకు మోదీ ప్రభుత్వం చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. పహల్గాం ఘటనపై దేశం యావత్తు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని చెప్పారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు మోదీకి మద్దతు ఇస్తూ యుద్ధం చేయాలంటూ గొంతు కలిపాయని గుర్తుచేశారు. అయినా యుద్ధం కొనసాగించకుండా అర్ధాంతరంగా నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.దేశానికున్న బలగంతో వీరోచితంగా పోరాడి పాక్ పీచమణిచి పీఓకేను స్వాధీనం చేసుకునే అవకాశాన్ని చేజేతులా కోల్పోవడం అత్యంత దురదృష్టకరమంటూ ఖర్గే ధ్వజమెత్తారు. జబ్బలు చరుచుకునే మోదీకి కీలక సమయంలో చేతులు ఎత్తేయడమే చేతనవుతుందని విమర్శించారు. దేశరక్షణ, సైనికులపై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి గైర్హాజరు కావడం ఆయన దేశభక్తికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 'గంభీరంగా కనిపిస్తున్నట్లు నటించే మోదీ నిజానికి అత్యంత భయస్తుడు. ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారు. కానీ స్వదేశంలో అగ్నిగుండంగా మారిన మణిపూర్‌కు మాత్రం వెళ్లలేదు. మణిపూర్ భారత్‌కు అత్యంత కీలకమైన ప్రదేశం. అక్కడ జరుగుతున్న ఆందోళనలను పరిశీలించేందుకు నేను, రాహుల్‌గాంధీ వెళ్లాం. బాధితులను పరామర్శించాం. మరి మోదీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదు? వారు దేశ పౌరులు కాదా? దేశ ప్రజలను పట్టించుకోకుండా ప్రపంచ దేశాలు తిరుగుతూ దేశ ప్రజలను మోదీ రోడ్లపై వదిలేశారు. మోదీ మాదిరి అప్పట్లో ఇందిరాగాంధీ భయపడలేదు. బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని చెప్పి చేసి చూపించారు..' అని ఖర్గే చెప్పారు. 'కార్యకర్తల కృషితోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆత్మ. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సమయంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్థమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి.

# అన్ని విధాలా అండగా ఉంటా

అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు.సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు, ఈ ఏకాదశి నుంచే పండుగలన్నీ ప్రారంభమవుతాయని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లేరోజు అని, ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలిలని కోరారు.తొలి ఏకాదశి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నాను. సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలతో రాష్ట్రం శోభాయమానంగా విలసిల్లాలి కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీకి చెందిన ఓ కార్యకర్త పట్ల మానవత్వం చాటుకున్నారు. క్యాన్సర్‌తో పోరాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్న అభిమానికి స్వయంగా వీడియో కాల్ చేసి పరామర్శించి, ఆయన చివరి కోరికను నెరవేర్చారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ, మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా ఉన్నారు. చంద్రబాబు అంటే ఆయనకు ఎనలేని అభిమానం. అయితే, కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆరోగ్యం క్షీణిస్తుండటంతో, జీవితంలో ఒక్కసారైనా చంద్రబాబుతో మాట్లాడాలని తన ఆకాంక్షను వెలిబుచ్చారు.ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆకుల కృష్ణకు నేరుగా వీడియో కాల్ చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని కృష్ణకు, ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సరిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్ చేయడంతో ఆకుల కృష్ణ తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని తెలిపారు.ప్రెస్ క్లబ్‌లో చర్చకు సిద్ధమని చెప్పారు. చర్చకు మూడు రోజుల సమయం ఇస్తున్నామని, ఫ్రిపేర్ అయ్యి రావాలన్నారు. లేదంటే చర్చకు వచ్చి బేసిన్లు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతుందని ఎద్దేవా చేశారు. పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో రైతు రాజ్యం తెచ్చింది కేసీఆర్. రైతు కేంద్రంగా ప్రభుత్వాన్ని నడిపింది బీఆర్ఎస్. నిజం తెలిసినా ఒప్పుకోలేని వ్యక్తి రేవంత్ రెడ్డి. సభ పెడితే బూతులు మాట్లాడుడే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. రైతు సంక్షేమంపై రేవంత్ రెడ్డి ఎక్కడ చర్చ పెట్టినా మేం రెడీ. 72 గంటలు సమయం ఇస్తున్నా.. ప్రిపేర్ అయ్యి చర్చకు రండి. రేవంత్ రెడ్డికి బేసిన్ తెలవదు, బెండకాయ తెల్వదు. దేవాదుల గోదావరి బేసిన్‌లో ఉందా అని అడుగుతడు. నల్లమల పులి అంటాడు.. మళ్లీ నల్లమల తెలంగాణలోనే ఉందా అని అంటడు.నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి పంపుతున్నారు. తన అనుచరులకు నియామకాలు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదు. 70 లక్ష మంది రైతుల ఖాతాల్లో నిధులు జమచేశాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. రైతుకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, వాగులు నిపింన ఘనత కూడా కేసీఆర్‌దే. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చెరువులను ధ్వంసం చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జీవం పోశాం. రూ.30 వేల కోట్ల విలువైన మత్స్య సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చింది కేసీఆర్ కాదా?. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగానికి కేసీఆర్ చేసినంత ఎవరూ చేయలేదు. ఎరువుల పంపిణీ చేతకాని మీరు.. కేసీఆర్‌ను చర్చకు పిలుస్తారా?.యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులు పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఎరువల కోసం యుద్ధాలు చేస్తున్నారు. ఆధార్ కార్డు చూపిస్తే రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వాలని ఆదేశించారు.

## పార్టీ ఎజెండా ముఖ్యం.. అధికారమే లక్ష్యం

స్వార్థపూరితంగా నిర్ణయాలు తీసుకునే ప్రసక్తే లేదన్నారు. 'పార్టీ ఎజెండా ముఖ్యం.. 2028లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యం' అనే నినాదంతో ముందుకెళ్తామని చెప్పారు. పార్టీ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యక్రమాలపై గురువారం ఆయన 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

అప్పుల గురించి రేవంత్‌కు అప్పుడు తెలియదా?

ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాదిన్నర కాలంలోనే పూర్తిగా విఫలమైంది. సీఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో మాట్లాడుతూ అప్పుల గురించి చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఈ అప్పుల సంగతి ఆయనకు తెలియదా? కనీస అవగాహన లేకుండానే హామీలు ఇచ్చారా? అమలు చేయాల్సి వచ్చేసరికి ఆర్థిక పరిస్థితి గురించి చెబుతారా? రైతు రుణమాఫీ ఇంకా పూర్తికాలేదు. రైతుబంధు అందడం లేదు. మహాలక్ష్మీ, గృహలక్ష్మి అంటూ ఎన్నో హామీలు ఇచ్చి... ఇప్పుడు రాష్ట్రం దివాలా తీసిందంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నమే కనిపిస్తోంది. కాంగ్రెస్ హామీలు అమలు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు ప్రజలు గుర్తించారు. ప్రజాస్వామ్య తెలంగాణ మాటలకే పరిమితమైంది. భైంసాలో ఎంతోమంది బీజేపీ కార్యకర్తలను జైల్లో పెట్టారు. గోరక్షకులను అరెస్టులు చేశారు.

ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు..

పదేళ్ల పాలన చూసిన తర్వాత బీఆర్ఎస్‌ను ప్రజలు వద్దనుకున్నారు. అందుకే కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ విధానాలనే అమలు చేస్తోంది. అందుకే కేవలం ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంది. బీఆర్ఎస్, కాంగ్రెస్.. రెండింటికీ ప్రత్యామ్నాయం బీజేపీ అనే అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో ఉంది. రెండు ప్రభుత్వాలను చూసిన తెలంగాణ ప్రజలు బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ పరిస్థితికి తగినట్లు బీజేపీ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుంది. అధికారంలోకి వచ్చేలా కష్టపడతాం.

ఒక్క ఎమ్మెల్యేతో మొదలుపెట్టి..

రాష్ట్రంలో బీజేపీ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉండేవారు. ఇప్పుడు 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, 8 మంది ఎంపీలు, ఒక రాజ్యసభ సభ్యుడితో బలమైన పార్టీగా ఎదిగింది. గతంలో కేవలం మూడు, నాలుగు శాతం ఓట్లున్న ఈ పార్టీ..గత పార్లమెంటు ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో సగం ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా అధికారంలోకి వస్తామనే ధీమా ఏర్పడింది.

గెలుపు గుర్రాలకే 'స్థానిక'టిక్కెట్లు

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నాం. జీహెచ్ఎంసీలో పెద్ద సంఖ్యలో సీట్లు వచ్చాయి. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై ఉన్న వ్యతిరేకత మాకు కలిసివస్తుంది. త్వరలో వర్క్‌షాప్ నిర్వహిస్తాం. ఎవరెవరికి సీట్లు ఇవ్వాలనే దానిపై చర్చిస్తాం. సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకుంటాం. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తాం. ఇతర పార్టీల నుంచి వచ్చేవాళ్లను చేర్చుకుంటాం. కొత్త నీరు వస్తేనే కదా ప్రవాహం పెరిగేది. టాలెంట్‌కు తగిన పదవులు కూడా ఇస్తాం. పాత, కొత్త నాయకులనే తేడా అస్సలు లేదు.

నిత్యం ప్రజల మధ్యనే ఉంటా..

రాష్ట్ర అధ్యక్షుడిగా క్షేత్రస్థాయి పర్యటనలకే తొలి ప్రాధాన్యత. పార్టీ పరంగా మాకు 38 జిల్లాలున్నాయి.

## గత పాలకుల నిర్లక్ష్యం పాపమే అలగనూరుకు గండి.

హెడ్ రెగ్యులేటర్ ఐదవ పంపు మోటార్‌కు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు పూజలు నిర్వహించి నీటి విడుదల చేశారు. అనంతరం గంగమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవడంతో శ్రీశైలం జలాశయం లో 878 అడుగులు నీటి మట్టం ఉందన్నారు.రైతులకు తాగు సాగు నీటి అవసరాల కోసం నీటి విడుదల చేయడం జరిగిందన్నారు. త్వరలో బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగుగంగా, ఎస్ ఆర్ బీసీ నీటి విడుదల చేస్తామన్నారు.గోరుకల్లు నుంచి కూడా సాగునీరు విడుదల చేస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం పాపమే అలగనూరుకు గండి.రూ. 30 కోట్లు ఖర్చు పెట్టుంటే అలగనూరు పూర్తి అయ్యేది. వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో నేడు రూ. 100 కోట్ల నుంచి రూ. 150 కోట్లకు చేరిందన్నారు. అలగనూరును త్వరగా పూర్తి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని విమర్శించారు.పోలవరం ను త్వరలో పూర్తి చేస్తామన్నారు. బనకచర్ల వలన తెలంగాణ కు ఎలాంటి నష్టం లేదని మంత్రి తెలిపారు.మిగులు జలాల కోసమే బనకచర్ల అన్నారు. బనకచర్ల వలన రాష్ట్రం, రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. రాజకీయ ఉనికి కాపాడుకోవడానికే తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల పై తప్పుడు వాదనలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.కార్యక్రమంలో పోతులపాడు సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, మార్కెట్ వార్డు చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు రవికాంత్, టీడీపీ పరిశీలకులు దేవళ్ల మురళి, మహేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ బోర్డు మెంబర్ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పోతుల రఘురామిరెడ్డి, పల్లె శివానంద రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.సంపద వికేంద్రీకరణ అవసరమని పేర్కొన్నారు. ఉదారవాద ఆర్థిక విధానాలను అవలంబిం చారంటూ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లను కొనియాడారు ."దేశంలో పేదల సంఖ్య పెరుగుతోంది. సంపద కొంతమంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. ఇలా జరగకూడదు. ఉద్యోగాలు సృష్టించే, గ్రామీణ ప్రాంతాలను వికాసం వైపు నడిపించే విధంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలి.

## ఓటేసిన వారిని కాటేస్తారా?

మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పాముల పుష్పా శ్రీవాణి, పీడిక రాజన్న దొర, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, విశ్వాసరాయి కళావతి హాజరయ్యారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో రెండు పక్షాలు ఉంటాయి. ఒకటి అధికార పక్షం రెండోది ప్రతి పక్షం, ప్రతి పక్షం బాధ్యత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై గొంతుగా నిలవడం. ఇచ్చిన హామీలపై నిలదీయడం ప్రతి పక్షం బాధ్యత. అమలు కానీ హామీలపై అడిగితే కేసులు పెట్టడం, నలకమందం అనడం సంప్రదాయం కాదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు హామీలు ఇచ్చారు. నెలలు గడుస్తున్నాయి. ఆ హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?" అంటూ బొత్స ప్రశ్నించారు.40 శాతం ఓట్లు ఉన్న మాకు ప్రజలు తరపున అడిగే హక్కు ఉంది. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థాయిలో ఈ మోసాలపై నిలదీస్తాం. ఏడాది పాలనలో ఉద్యోగాలు తీసి.. నిరుద్యోగ భృతి మాట లేకుండా చేశారు. ఈ ఏడాది నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి రూ.36 వేలు ఎప్పుడు ఇస్తారు?. మా ప్రభుత్వంలో హామీల అమలు కోసం మేనిఫెస్టోను జేబులో పెట్టుకుని తిరిగితే.. కుటమి నాయకులు అమలు చేయలేక వారి మేనిఫెస్టోను బిరువాలో పెట్టారు." అంటూ బొత్స దుయ్యబట్టారు."పువ్వు పుట్టిగానే పరిమళించినట్లు లోకేష్ మంత్రి అయ్యారు. తండ్రికి మించిన అబద్ధాలు లోకేష్ మాట్లాడుతున్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం "పేరు గొప్ప.. ఊరు దిబ్బ" అన్నట్లు ఉంది. ఏడాది పుర్తి అయినా కేంద్రం ఇచ్చిన సాయం తప్ప రాష్ట్ర హామీ ఏమైంది?. సభ సాక్షిగా మే నెలలో ఇస్తామని చెప్పిన మంత్రి లోకేష్ ఏ మే నెలలో ఇస్తారో చెప్పాలి. వైద్య విద్యార్థులపై ఆడ పిల్లలు, చిన్న పిల్లలు అని చూడకుండా లాఠీఛార్జ్ చేయడం ప్రభుత్వ ధర్మం కాదు. ఏమి చేసిన అడిగే వారే లేరని వ్యవహరించడం సరికాదు. మనిషికి ఉన్న ఆశపైనే మోసపురిత రాజకీయాలు చంద్రబాబు చేస్తారు..చంద్రబాబు ఎప్పుడూ రైతులు, మహిళాలనే మోసం చేసి ముఖ్యమంత్రి అవుతున్నారు. రాష్ట్రంలో రైతులకు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. సరైన గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత ప్రభుత్వనిదే. వాటిపై మాట్లాడితే కేసులు పెట్టి తాట తీస్తామని వ్యాఖ్యలు చేస్తారా?. ఉపాధి హామీలో ఎప్పుడైనా మూడు నెలల బకాయిలు చెల్లించకుండా ఉంచారా?. రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని వారిని ఇబ్బందులకు గురి చేస్తారా?. మంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు" అంటూ బొత్స నిలదీశారు.మాజీ మంత్రి కురుసాల కన్నబాబు మాట్లాడుతూ.. మోసపోయింది ప్రజలు తప్పు.. చంద్రబాబు కాదు. ఓటేసిన వాడిని కాటేసిన వారు ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబే.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పథకాలు కాపీ కొట్టి.. పక్క రాష్ట్రాల్లో కొన్ని కాపీ కొట్టి నయవంచన చేశారు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చేతులెత్తేసిన ఘనత చంద్రబాబుది.

అఖండ భూమి

సోమవారం 07-07-2025

# నాలుగు లేబర్ కోట్లతో కార్మిక వర్గాన్ని వంచించ చూస్తే బిజెపి ప్రభుత్వ పతనం తప్పదు

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని ఉపసంహరించుకోవాలి....

జులై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి....



**ఆలేరు జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు ప్రధాన డిమాండ్ తో జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు పెట్టాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వదేశీ విధానం పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశీ విధానాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రభుత్వ ఆధీనంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. 50 కోట్ల మందిగా ఉన్న అసంఘటిత, సంగటిత రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, స్కీం వర్కర్లు, కేజీబీవీ, ఆశ వర్కర్లు, అంగన్వాడి, వసతి గృహాలు, కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు జులై 9న జరిగే కార్మిక, ఉద్యోగ అన్ని వర్గాల హక్కుల కోసం జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కల్లపు చంద్రయ్య, సాయిరాం, పంజాల మురళి, కుర్రి మార్కండేయ, దారా భాస్కర్, ఊరడి రామచంద్రు, ఓరుగంటి మైసయ్య, తదితరులు పాల్గొన్నారు....

# నాలుగు లేబర్ కోడుల రద్దుకై పోరాడాలి



**బెల్లంపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అలాగే ప్రజా సంఘాల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ...ఈనెల జులై 9న జరుగు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తు.ఈ జాతీయ సమ్మె17.అత్య అవసర డిమాండ్లను లేవనెత్తింది.వీటితోపాటు.ఆయా రంగాలలోని యూనియన్లకు తమ నిర్దిష్ట డిమాండ్లను జోడించే అవకాశం కల్పించింది.మొదట ముఖ్యమైన డిమాండ్స్ కార్మిక కోడ్ లను రద్దు చేయడం 2014 నుండి మోడీ ప్రభుత్వం నిరంతరం ప్రయాణిస్తూన్న విషయం దేశంలో ఉన్న కార్మిక చట్టాలను పూర్తిగా సవరించింది వాటిని కేవలం నాలుగుకు తగ్గించడం 29 కేంద్ర చట్టాలను వందలాది రాష్ట్ర చట్టాలు ఉన్న ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నలుగుకు నాలుగు తగ్గించడం కార్మిక చట్టాన్ని అంతిమంగా కార్మికులను రక్షించడానికి రూపొందించబడ్డాయి దీనిని తీసుకోకుండా ఉన్న కట్టాలను పూర్తిగా రద్దు చేయడం ద్వారా పని ప్రదేశంలో కార్మికుల రక్షణ,గేవ వేతన పరిస్థితులను పరంగా ప్రస్తుత పరిస్థితులు మోడీ సర్కారు దెబ్బతీయ బోతున్నది.నేడే మన దేశంలో కార్మికులను భావిస్తున్న హక్కులు కార్మిక చట్టాలపై ఉన్నాయి.ఆ చట్టాల సారాంశం కార్మికుల రక్షణ.ఈ చట్టాలు వారిని ఒకచోట చేర్చి ముందుకు నడిపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది అత్యంత ముఖ్యమైన విషయం వారి సమిష్టిగా భేరసారాలు చేయడానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తారు.అయితే కార్మిక యూనియన్ సంస్థలను సమిష్టి బేరసరాలను బలహీన పరచేయాలని చూస్తుంది మోడీ ప్రభుత్వం దీనిని దింపి కొట్టడం కార్మికుల ముందున్న కర్తవ్యం.

**ఇవీ సమ్మె డిమాండ్స్**

(1) కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

(2) కనీస వేతనం నెలకు రూపాయలు 26000 చెల్లించాలి.కాంట్రాక్ట్ కార్మికులను.స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి.(3) ఉపాధి ని అవుట్ సోర్సింగ్ చేయడం.పరిమిత కాలా ఉపాధిని తీసుకు రావడం ఆమోద యోగ్యం కాదు. అన్ని రకరకాల కాంట్రాక్ట్ కార్మికులను సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.(4) ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూపాయలు 10000/-రూపాయలు చెల్లించాలి.వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి.గిగ్ వర్కర్స్ మత్స్య కారులు గృహ కార్మికులు.అతిధి కార్మికులు.స్కీం వర్కర్లు.పోర్టర్లు. దుకాణదారులు.మోటర్ కార్మికులు. నిర్మాణ కార్మికులు.భద్రత కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం,పెన్షన్ ఉండేలా చూడాలి.(5)ఎన్.పి.ఎస్.యు.పి.ఎస్.నీ రద్దు చేసి పాత కట్టబద్ధమైన పెన్షన్లు పునరుద్ధరించాలి.(6) పిఎఫ్.బోనస్ పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి.(7)దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లో పు ట్రేడ్ యూనియన్ ను నమోదు చేసుకోవాలి.సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్ ఒ.కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.(8) ద్రౌవ్యోల్బ నాన్ని నియంత్రించాలి.ఆహార పదార్థాలు మందులు,వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి.వంట గ్యాస్, పెట్రోలియం,ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైంజ్ సుంకాన్ని తగ్గించాలి.ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సర్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి.(9) ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి.జాతీయ ఆస్తుల,అమ్మకాన్ని నిలిపివేయాలి.ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి.బొగ్గు ఇతర గనుల నుండి ఇచ్చేలా లాభాలు 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం.ముఖ్యంగా రైతులు.గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి.(10) ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామి నాథన్ సిఫార్సు ప్రకారం (సి2ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి విత్తనాలు. ఎరువులు.విద్యుత్తు పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి.పంటల భీమను ప్రవేశపెట్టాలి.రుణ బాధ్యతను రద్దు చేయాలి.కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రా త్మక పోరాటం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలను ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి.(11) విద్యుత్ సవరణ చట్టం 2002 ని రద్దు చేయాలి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.

(12) ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి.ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి. సంవత్సరానికి ?2 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి.రోజుకు రూపాయలు 600 వేతనం ఇవ్వాలి.పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.(13)అందరికీ ఉచిత విద్యను అందించాలి.ఆరోగ్య సంరక్షణ తాగునీరు పరిశాధ్యం,గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి.2020 నూతన విద్య విధానాన్ని ఉపసంహరించుకోవాలి.

(14) అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్. ఎ) కఠినంగా అమలు చేయాలి.జీవ వైవిధ్య చట్టం,2023-అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపయోగించుకోవాలి.అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి ప్రభుత్వానికి అధికారులను కట్టబెట్టి సవరణ లన్నింటిని తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి.

(15) భవన నిర్మాణ కార్మికులు. స్కీమ్ వర్కర్లను ఐఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి.ఇస్రా పోర్టల్ లోని నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య భీమా ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పని వారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రత కల్పించేలా చట్టం రూపొందించాలి.

(16) బిలియానిర్లపై పన్ను ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి.(17)భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సంస్కృతిక బహుళత్వం,భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బతీసే దేశ సమాఖ్య వ్యవస్థను బలహీన పరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి. భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన సమ్మెలో ఇది అతి పెద్ద సమ్మె ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలి మోడీ ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక కావాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యా మొగిలి ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు సాలిగామ సంతోష్, మండల కార్యదర్శి నరాల ప్రహ్లాద్, మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ,మండల సహాయ కార్యదర్శి వాసాల నాగరాజు,మండల ఆర్గనైజ్ సెక్రటరీ పట్టి శంకర్,మండల కోశాధికారి కామెరా మల్లయ్య,మాజీ ఎంపీపీ మెట్టుపల్లి ధర్మయ్య సిపిఐ రేచిని గ్రామ కార్యదర్శి కామెరా దుర్గయ్య, కిష్టంపేట సిపిఐ గ్రామ కార్యదర్శి దాసరి లక్ష్మి,తంగళ్ళపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి ఎలిగేటి భీమేష్,బోయపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి కొండు సాయి కుమార్,చంద్ర పల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఎర్ర మనోజ్, తాండూర్ గ్రామ సిపిఐ కార్యదర్శి మీసాల సన్యాసి,ముత్తె శంకర్,ఎడ్ల బాపు,బానక్క,ఉట్నూర్ అంకేష్,తాని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు...

# కాలినడక ద్వారా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్







**ఆలేరు జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కాలినడకన కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునేందుకు వెళుతున్న తరహాలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. ఉదయం 5:30 గంటల సమయం కే పట్టణానికి చేరుకున్న ఆయన అన్ని వార్డులలో కలియ తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి, ప్రజా ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల గృహ నిర్మాణ స్థలాలకు వెళ్లి, గృహ నిర్మాణాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 1500 రూపాయలకే ఇసుక సరఫరా చేయాలని ఇసుక రవాణా వారికి ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తహసిల్దార్ ఆంజనేయులు, ఆలేరు సి ఐ కొండల రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తే ప్రభుత్వం నిర్మాణ లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పట్టణంలోని బీరప్ప ఆలయం సమీపంలోని కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, నివాసాల పై నుండి వెళ్లే 11 కెవి విద్యుత్ తీగల తొలగింపు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం కోసం అవసరమయ్యే నీటి కోసం నల్ల కలెక్షన్ కోసం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా దాదాపు 5000 రూపాయలు (నల్ల కలెక్షన్, గుంత తోవ్వడం,) ఇతర ఖర్చు అవుతాయని లాంటి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా రాకపోకల ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించి, సమస్య తక్షణ పరిష్కారం కోసం యుద్ధ ప్రతిపాదికన నిర్మాణం చేపట్టి, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల టెంపుల్ సిటీ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయనున్న వేద పాఠశాల ప్రాకారాల నిర్మాణ పనుల కు ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమం చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమం%శ్రీశీ% భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఇజాజ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత, ఎగ్గిడి శ్రీశైలం, బీజని భాస్కర్, గాజుల దశరథ యాదవ్, అంగడి ఆంజనేయులు, జూకంటి సంపత్, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# పేలుడు పదార్థాల విలువ కేసులో నా భర్త చంద్రశేఖరకు ఎలాంటి సంబంధం లేదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి! జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో పేలుడు పదార్థాలు నిల్వ కేసులో తన భర్త రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని అర్ధరాత్రి 12 గంటలకు అరెస్టు చేసి జైలుకు తరలించాలని కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశం సందర్భంగా మాట్లాడుతూ. మా కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అండగా ఉన్నారని అన్నారు. శ్రీవారి వెంచర్ ను విబూస్ వెంచర్స్ వారికి అప్ప చెప్పామని అన్నారు. మా భర్త చంద్రశేఖర్ రెడ్డి పై గుంట భూమి కూడా లేదని ఆమె ఆరోపించారు. రాజకీయ ఎదుగుదలకు ఓర్వలేకనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేశారని కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. రాజకీయ కక్ష కారణంగా తమపై ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. మా భర్త ఎలాంటి తప్పు చేయలేదని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కృషి చేస్తున్నామన్నారు. పేలుడు పదార్థాలు నిర్వహిస్తున్న భర్త చంద్రశేఖర్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు అన్నారు. మా కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్లు అండగా ఉన్నారని పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్దోషిగా బయటకు వస్తారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు గెలుపు కోసం తమవంతు కృషి చేశామన్నారు. దాని ఫలితంగానే టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి పదవి కట్టబెట్టాలని ఆమె అన్నారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత పరిశ్రమ చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉరుదొండ వనిత రవి, మాజీ కౌన్సిలర్లు శివ కృష్ణమూర్తి, కంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, వంశీ, పిడుగు మమత, సాయిబాబా, సుగుణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సత్యనారాయణ నియమకం



**యాదగిరిగుట్ట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మంగ సత్యనారాయణను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండేం సంజీవరెడ్డి నియమిస్తూ ఆదివారం నాడు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ నియామకం అయ్యారు. నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవర్ రెడ్డి గారు మంగ సత్యనారాయణను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.....

# "బిల్లు.. మొర్రో"

-గత ప్రభుత్వ హయంలో మోసపోయిన సర్పంచులు

-ఈ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం.. పోటీకు జంకుతున్న మాజీలు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రాష్ట్రంలోని కొన్ని గ్రామపంచాయతీల్లో గత ప్రభుత్వ హయంలో సర్పంచులు సొంతంగా ఖర్చుపెట్టి చేసిన పనులు స్మశాన వాటికలు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సిసి రోడ్లు, మురుగు కాల్వలు లాంటి పనులు చేసినప్పటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే, మరికొందరు భిక్షాటన చేసి నిరసన తెలిపిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్రంలోని 12,769 గ్రామాలకు ప్రభుత్వం ప్రతినెల నిధులు విడుదల చేసింది. ఇవి పంచాయితీ ఖాతాల్లో కనిపించినప్పటికీ వీటిని నేరుగా వినియోగించకుండా ఆర్థిక శాఖ ఆంక్షలు అడ్డుగా నిలిచాయి. పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన చెక్కులు సబ్, జిల్లా ట్రెజరీ కార్యాలయాల్లో పాసైన చివర్లో ప్రభుత్వ అనుమతి పేరిట ఆర్థిక శాఖ లో నిలిచిపోయాయి. గత ప్రభుత్వ హయంలో గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు కాక, సొంతంగా చేసిన పనులకు డబ్బులు రాక వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారైన పోటీ చేయడానికి అభ్యర్థులు జంతుతున్నారు. గత ప్రభుత్వ హయంలో మోసపోయిన సర్పంచులు స్థానిక సంస్థల ఎన్నికలు వద్దు బాబో అంటూ భయాందోళనకు గురవుతున్నారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన ప్రభుత్వవిప్



**యాదగిరిగుట్ట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడు యాదగిరిగుట్ట పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సామాజిక న్యాయసాధకుడు, సబ్బండ వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త, హరిత విప్లవంలో కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తదితరులు పాల్గొన్నారు...

# కేటీఆర్ వైఖరి మార్చుకోకుంటే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెడతారు



**ఆలేరు జూలై 6 (అఖండ భూమి న్యూస్):** నిరంతరం ప్రజాప్రభుత్వంపై ఆరోపణలే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ వైఖరి మారకుంటే ప్రజలు టిఆర్ఎస్ పార్టీని బొంద పెడతారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న శాసనసభ ఎన్నికలలో 100 సీట్లు సాధించి బిఅర్ఎస్ పార్టీని బొంద పెడతామని జోష్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు వచ్చే ఎన్నికల్లో వంద కొట్టి బీఆర్ఎస్ ను బొందపెడతామని అన్నారు. ముఖ్యమంత్రి ని వాడు వీడు అంటే నిన్ను ఒరేయ్ అనాల్సి వస్తుందని హెచ్చరించారు. కేటీఆర్ కు అహంకారం, బలుపు, కొవ్వు ఏ మాత్రం తగ్గలేదన్నారు. ప్రజలు మొహం మీద ఊసినా నీకు సిగ్గు రావడం లేదుని అన్నారు. కెసిఆర్ కు ఇప్పటికే చాలా సార్లు చెప్పినప్పటికీ బలుపు తగ్గించుకోవడం లేదన్నారు. ఓడిపోయి మూలకు కూర్చుకొన్న మొసగాడివి నువ్వు, నీతో కూడా మా సీఎం చర్చకు రావాలా ప్రశ్నించారు. ప్రజలు చీ కొడితే ఫామ్ హౌస్ , గెస్ట్ హౌస్ లకు పరిమితమైన మీకు, మా రేవంత్ రెడ్డి తో పోటీన అని నిలదీశారు. మీ బతుకులు తెలిసే గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీని ఓడించారని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో జీరో చేసిన ప్రజలు విజ్ఞులు అని కొనియాడారు. ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసన్నారు. మీ భాగోతాన్ని మీ చెల్లె కవితనే బయటపెట్టిందని చలోక్తులు విసిరారు. పార్టీకి పట్టిన కోవర్టు, దెయ్యాన్ని నువ్వేనని కవితనే అంటోందన్నారు. ఇంకోసారి ముఖ్యమంత్రి పై నోరు పారేసుకుంటే నాలుక కోస్తామని హెచ్చరించారు....

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుంది



**కొత్తగూడెం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో మద్దతు విడుదల ఈ నాలుగు లక్షల 50 వేల మందికి అందజేశామని తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల 50 వేల పనులు సెలవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని బాధ పడవద్దు అని అన్నారు. మిగతా విడుదలలో వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గత పదివేలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అనేక కట్టు కథలు అన్నీ ప్రజలను అయోమయానికి గురి చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోదించారు. ప్రజలు వారి కుట్రలకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో రైతు, నిరుపేదల సంక్షేమం కోరేది కేవలం ఇందిరమ్మ రాజ్యం మాత్రమేనని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు, విద్యావేత్త ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి... ఘనంగా నివాళ్లు... కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**అల్విన్ కాలనీ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ ప్రజాలకు ఆదర్శవంతులు, నిబద్ధత సచ్చీలత దళిత జనోద్ధరణ కృషీవలడు, స్వేచ్ఛ సమానత్వం, సామాజిక న్యాయం సౌభ్రాతుత్వం పై దేశ ప్రజలను చైతన్యం చేసి,నిమ్న వర్గాల నుండి ఉన్నత స్థానాలను అధిరోహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్, అంబెడ్కర్ విగ్రహాలను పూలమాలతో సన్మానించి మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయ పరిపాలన దక్షత అనుభవాలు, సామాజిక న్యాయం కోసం ఆయన కృషిని గుర్తు చేసుకుంటూ అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాగిత కుటుంబాన్ని పరామర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక బాధిత కుటుంబాన్ని ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి పరామర్శించారు. లింగాపూర్ గ్రామానికి చెందిన బిజెపి దళిత మూర్ఛ జిల్లా నాయకులు భూంపల్లి భూపాల్ అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. భాజ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాల కేసులో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్...

పరారీలో అతని సోదరుడు సురేందర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలో ఇటీవల పోలీసులు పట్టుకున్న జిలేటిన్ స్టిక్స్, ఇతర పేలుడు పదార్థాల కేసులో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. జిలేటిన్ స్టిక్స్ సరఫరాలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డితో పాటు అతని సోదరుడు సురేందర్ రెడ్డి ప్రమేయం ఉన్నట్టుగా పోలీసుల విచారణలో తేలినట్టు సమాచారం. అయితే గడ్డం సురేందర్ రెడ్డి పరారీలో ఉండటంతో పోలీసులు అతని కోసం గాలిస్తున్నట్టుగా తెలుస్తోంది. గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని కేపీఆర్ కాలనీలో ఓపెన్ ప్లాటులో బండరాళ్లు పేల్చేందుకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి చెందిన శ్రీవారి ఏకో టౌన్ షిప్ నుంచి జిలేటిన్ స్టిక్స్, ఇతర పేలుడు పదార్థాలు తీసుకువచ్చినట్టుగా సమాచారం. ఈ కేసులో ప్రభుత్వ అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను తన వెంచర్ లో నిలువ చేయడంతో పాటు ఇతరులకు సరఫరా చేసిన కేసులో చంద్రశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి నిజామాబాద్ జైలుకు తరలించినట్టుగా సమాచారం.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** నూతనంగా భీంగల్ కి వచ్చినా ఎస్సైను శాలువాతో సన్మానించిన బడా భీంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇటీవల నిజామాబాద్ ఎస్బిఐ కార్యాలయం నుండి భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చి సందీప్ బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.సందీప్ ను బడా భీంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎస్సై కే.సందీప్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులతో ఎస్సైకే.సందీప్ మాట్లాడుతూ.మీ గ్రామం పాటు చుట్టుపక్కల గ్రామాలలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా మీ వంతు సహకారాన్ని పోలీసుల కు అందించాలని ఎస్సై నాయకులకు కోరడం జరిగింది. ఎస్సైని సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పిట్ల శ్రీనివాస్, విజయ్ రత్నం, రాగుల మోహన్, రాగుల లింబన్న, మల్లేష్ గట్టు సతీష్ శంకర్ తదితరులు ఉన్నారు.


## సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ ప్రత్తిపాటి

సూపర్ -6 తో పాటు.. ప్రజలకోసం చంద్రబాబు ఎన్నోమంచిపనులు చేస్తారు



**చిలకలూరిపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** సూపర్ - 6 హామీలతో పాటు... ప్రజలకు ఇవ్వని హామీల్ని కూడా చంద్రబాబు అమలుచేస్తున్నారని, మునుముందు వారి సంతోషం కోసం ముఖ్యమంత్రి ఇంకాఎన్నో మంచిపనులు చేస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా పట్టణంలోని 21, 23, 24 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పనితీరు... సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రత్తిపాటి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అధికారులు... ఇతర సిబ్బంది పనితీరుపై ప్రత్తిపాటి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం ఫిర్యాదులపై వెంటనే అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకం లబ్ధి కలిగేలా చూడాలన్నారు. ప్రజలు చెప్పిన అంశంపై స్పందిస్తూ... కాలువల్లో పూడిక తీయడాన్ని ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారని ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాకాలంలో ఎక్కడా రోడ్లపై వర్షపునీరు నిలవకూడదని, మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా డ్రైనేజ్ లను శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. స్వార్థపరులు.. దోపిడీదారుల్ని ప్రజలు దూరం పెట్టాలని, పనిచేసే కూటమిప్రభుత్వానికి మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, గంజి మోహన్, కంచర్ల శ్రీను, కనమర్లపూడి రమేష్, మసాలా సాంబయ్య, సయ్యద్ మస్తాన్ వలి, తెల్లబాటి మోహనకృష్ణ, కంచర్ల వెంకటేష్, సిల్వర్ హరి, కాటాబత్తుని శ్రీనివాస్, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, పోతురాజు, కౌన్సిలర్ లు మహిళ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి భారీ విరాళం.



**ఆలమూరు,జూలై 6(అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఆలమూరుకు చెందిన సత్యలక్ష్మి రైస్ మిల్స్ అధినేత వెత్సా గవర్రాజు అండ్ పార్ట్నర్స్ భారీ విరాళాన్ని అందించారు. ఆలయంలో రాజగోపురాల నిర్మాణంలో వినియోగించమని కోరుతూ రూ.1,00,116లు విరాళంగా అందించారు. కార్యక్రమంలో వెత్సా నెహ్రూ,వెత్సా సురేష్, వెత్సా రాము,వెత్సా గుప్తా,వెత్సా సూరిబాబు, ఆలమూరు నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు, గన్ని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పల్లంకుర్రులో పిచ్చికుక్క స్వైర విహారం



**కాట్రేనికోన జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం పల్లంకుర్రులో ఆదివారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. దొరికిన వారిని కాటేస్తూ వెళ్ళిపోయింది. ఈ పిచ్చి కుక్క దాడిలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో గాయాల పాలైన వారు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.

# భీంగల్ మండల్ రహత్ నగర్ కి చెందిన సిరికొండ శిరీష 108 లో నార్మల్ డెలివరీ

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ 108 అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ తల్లి శిశువు ఇద్దరు సురక్షితం వివరాల్లోకి వెళితే సిరికొండ శిరీష వయస్సు 32 సంవత్సరాలు గ్రామము రహత్ నగర్ మండలం భీంగల్ శిరీష పురిటి నొప్పులతో బాధపడుతూ సహాయ అర్థం 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడం జరిగింది 108 సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకొని శిరీషను పరిశీలించి పీహెచ్సీ భీంగల్ కు తీసుకురావడం జరిగింది తదనంతరం పీహెచ్సీ సిబ్బంది శిరీషను పరిశీలించి మెరువైన చికిత్స గురించి 108 అంబులెన్స్ లో ఆర్మూర్ ప్రభుత్వ హాస్పిటల్ పంపగా శిరీషను అంబులెన్స్ లో తీసుకొని ఆర్మూర్ ఏరియా హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యలో ఆంబులెన్స్ లో అధికపురిటి నొప్పులతో బాధపడుతున్న శిరీషను గమనించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి అంబాదాస్ మరియు పైలెట్ రాజన్న వాహనాన్ని పక్కకు నిలుపుకొని అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేయడం జరిగినది ఆరోగ్యవంత ఆరోగ్యవంతమైన ఆడ శిశువు జన్మించినది తల్లి శిశువు ఇద్దరు సురక్షితంగా ఉన్నారు . వీరి ఇరువురిని మెరుగైన చికిత్స గురించి ఆర్మూర్ ఏరియా హాస్పిటల్కు సురక్షితంగా తరలించి అడ్మిట్ చేయడం జరిగింది శిరీషతో పాటు ఉన్న వారి బంధువులు వారి భర్త 108 అంబులెన్స్ పనితీరును చాలా గొప్పగా ప్రశంసించారు భీమ్గల్ ఏరియా హాస్పిటల్ తీసుకువచ్చినంక డ్యూటీ నిర్వహిస్తున్న సిస్టర్ పరిశీలించి ఎక్కడ సౌకర్యం లేదని మహిళా ఆరోగ్యం పరిస్థితి గమనించిన తర్వాత ఆర్మూర్ కి రిఫర్ చేయడం జరిగింది శిరీష అనే మహిళ జన్మించిన శేషు ఆరోగ్యపరంగా ఉన్నారని 108 సిబ్బంది పలువురు అభినందనలు తెలియజేశారు కుటుంబ సభ్యులు 108 సిబ్బంది సేవలను ఎన్నటికి ఆత్మ రాలేమని కుటుంబ సభ్యులు చెప్పడం జరిగింది



## ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు



అధునాతన హెల్త్ చెక్ అప్ మిషన్..

ప్రత్తిపాటి పుల్లారావు పై పలువురు వైద్య ప్రముఖుల ప్రశంసలు

**చిలకలూరిపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో ప్రజలందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో (డి.హెచ్. వో ఎస్) దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీసెస్) హెల్త్ చెక్ అప్ ఏ టీ ఏం యంత్రాన్ని త్వరలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన ఈ యంత్రం ద్వారా 43 రకాల ఆరోగ్య పరీక్షలను చేసి, నివారణా చర్యలను కూడా నిపుణులు సూచించే విధంగా , త్వరలో ప్రత్తిపాటి గార్డెన్ నందు ఈ యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్రం ద్వారా షుగర్ రాండమ్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్, బీపీ, హార్ట్ బీట్, ఆక్సిజన్ లెవెల్స్ చెకప్, బి.ఏం. ఐ .పరీక్ష,డిజిటల్ హెల్త్ రిపోర్ట్ వంటి అధునాతన పరీక్షలను తక్కువ సమయంలో,తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు అందించనున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, రోగాలను త్వరగా గుర్తించడం వంటి సేవలే లక్ష్యంగా ఈ బృహత్తర యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

### ప్రత్తిపాటి సేవలను ప్రశంసించిన పలువురు ప్రముఖులు

(డి.హెచ్. వో ఎస్)హెల్త్ చెక్ అప్ ఏ.టి.ఎమ్.యంత్రాన్ని పలువురు ప్రముఖులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యంత్ర పనితీరును పరిశీలించిన ప్రతీ ఒక్కరూ ప్రత్తిపాటి పుల్లారావు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అతి తక్కువ సమయంలో 43 రకాల పరీక్షలను చేయడం, అలాగే ఆ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను నిముషాల వ్యవధిలో అందించే ఇటువంటి అధునాతన యంత్రాన్ని ఏర్పాటు చేసిన ప్రత్తిపాటి పుల్లారావు అభినందనీయుడని డి.ఎస్.పి. నాగేశ్వరరావు తెలిపారు. అలాగే మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, తహసీల్దారు హుస్సేన్, పట్టణ సీఐ.పి.రమేష్, రూరల్ సీఐ బి. సుబ్బా నాయుడు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ముద్దన రమేష్, రాష్ట్ర పార్టీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిగురుపాటి రామారావు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రామకృష్ణ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, న్యూట్రిషనిస్ట్ మారెళ్ల ఇందిర తదితరులు యంత్రాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సేవలను త్వరలో ప్రత్తిపాటి గార్డెన్ నందు ఏర్పాటు చేయబోతున్నట్లు హెల్త్ క్యాంపుల ఆర్గనైజర్ కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.

## దివంగత ఎస్సై అశోక్ కి ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి రూ.26 లక్షల చెక్కును అందించిన 2009 బ్యాచ్ ఎస్సైలు

**ఆలమూరు,జూలై 6(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని 2009 ఎస్సై బ్యాచ్‌కు చెందిన 1100 మంది ఎస్సైలు తమ బ్యాచ్‌మేట్ ఆలమూరు ఎస్సై ఎం. అశోక్ స్వగ్రామమైన నర్సాపురం లోని నివాసానికి విచ్చేసి ఆయనకు నివాళులు అర్పించారు.గత నెల జూన్ 26 వ తేదీ తెల్లవారుజామున, విధి నిర్వహణలో ఉన్న సమయంలో అశోక్ మరియు కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరిద్దరూ ప్రాణాలు కోల్పోయారు.ఈ సందర్భంగా 2009 బ్యాచ్‌కి చెందిన అధికారి బృందం దివంగత ఎస్సై అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన భార్య మరియు ఇద్దరు కుమారులకు ధైర్యాన్ని, మానసిక మద్దతును ఇచ్చారు.అలాగే, వారి బ్యాచ్ తరఫున ఏర్పాటైన 2009 బ్యాచ్ ఎస్సైలు(ఏపి అండ్ టిఎస్) వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ. 26 లక్షల చెక్కును కుటుంబానికి అందించారు.తర్వాత దివంగత కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ స్వగ్రామమైన ఆలమూరు ను కూడా వారు సందర్శించి, ఆయన కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు.2009 బ్యాచ్ వెల్ఫేర్ సొసైటీ 2020లో



స్థాపించబడిందని,అప్పటి నుండి ఈ సొసైటీ ద్వారా వారి బ్యాచ్‌కి చెందిన అవసరంలో ఉన్న కుటుంబాలకు ఇప్పటివరకు రూ. 2 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని,ఇది పోలీస్ శాఖలో ఒక దృఢమైన ఐక్యత, మానవీయత, మరియు సహచరత్వానికి చక్కటి ఉదాహరణగా నిలిచిందని,2009 బ్యాచ్ ప్రారంభించిన ఈ నైతిక విధానం ప్రేరణగా, ఇతర బ్యాచ్లు కూడా ఇటువంటి వెల్ఫేర్ సమితులను ఏర్పాటు చేసి, సహాయసహకారాలను




కొనసాగిస్తున్నాయని వారు అన్నారు."చిన్న చిన్న సహాయాలు కలిస్తే, ఒక కుటుంబ జీవితాన్ని మారుస్తాయి" అనే నమ్మకంతో ఈ సమితి ముందుకు సాగుతోంది.

# దళిత జన బాంధవుడు సామాజిక న్యాయ పోరాటయోధుడు మాజీ ఉపప్రధాని



బాబు జగజ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి.

**యానం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** బాబు జగజ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్,సి.ఐ- అడలర్సన్,ఎస్సై-శేరు నూకరాజు,పి.ఎ- ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ప్రజల గుండెలలో నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్. ఆయన సామాజిక న్యాయం-సమానత్వం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి.. జగజీవన్ రామ్ రాజకీయ నాయకుడు కాదు,బడుగు- బలహీన వర్గాల హక్కులకోసం నిలబడిన మహానాయకుడు- స్వాతంత్ర్య సమర యోధుడు-సంఘ సంస్కర్త- రాజకీయవేత్త బీహార్ లో వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన వ్యక్తి....భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు, భారతదేశంలో అత్యధిక కాలం కేబినెట్ మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన వ్యక్తి.. జగజ్జీవన్ రామ్ కేంద్ర కార్మిక మంత్రిగా 1946- 1952,కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిగా 1952- 1956,కేంద్ర రవాణా మరియు రైల్వే మంత్రి గా 1956-1962, కేంద్ర కార్మిక ఉపాధి మరియు పునరావాస మంత్రిగా 1966-1967, కేంద్ర ఆహార మరియు వ్యవసాయ మంత్రిగా 1967-1970, కేంద్ర రక్షణ మంత్రిగా 1970- 1974,1977-1979 కేంద్ర వ్యవసాయం మరియు నీటిపారుదల మంత్రిగా 1974-1977, భారత ఉప ప్రధానిగా పదవులు నిర్వహించిన మహోన్నత వ్యక్తి బాబు జగజీవన్ రామ్.. 1985లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధుడని, బాబూజీ ఎప్పుడూ అన్యాయాన్ని నిర్భయంగా ఎదుర్కొన్నారని,తన ధైర్యం,నిజాయితీ, జ్ఞానం,తన అమూల్యమైన అనుభవంతో ఎల్లప్పుడూ దేశ సంక్షేమం కోసం పనిచేశారని,దళిత సమాజ పరిస్థితిని మార్చి,దానికి కొత్త దిశా-నిర్దేశం చేసిన స్వతంత్ర భారతదేశ గొప్పనాయకులలో బాబు జగజ్జీవన్ రామ్ ఒకరని,బాబూజీ 1986 జూలై 6 న తుదిశ్వాస విడిచారని ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ తెలిపారు.

## కోటప్పకొండ విశిష్టత, ఔన్నత్యం దెబ్బతినకుండా పర్యాటకాభివృద్ధి

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అనుసంధానం..అభివృద్ధి



**చిలకలూరిపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర శైవక్షేత్రమైన కోటప్పకొండ విశిష్టత... ఔన్నత్యం దెబ్బతినకుండా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రముఖపుణ్యక్షేత్రాన్ని.. కొండవీడుకోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నేది ప్రభుత్వ ఆలోచన అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం కొండపైన టీడీపీ నేత తేళ్ల సుధీర్ ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**టెంపుల్ టూరిజంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాల అనుసంధానం**

ఆధ్యాత్మిక కేంద్రాలను .. సమీపంలోని పర్యాటక కేంద్రాలను కలుపుతూ... టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వముందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలకు దగ్గరలో పర్యాటకాభివృద్ధికి అవకాశమున్న ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా భక్తులతాకిడి కూడా పెరుగుతుందన్నారు. కొండవీడు కోట సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించాలని ఇప్పటికే కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొండపైన తాగునీరు.. మరుగుదొడ్లు.. వసతికేంద్రాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆలయ అధికారుల్ని ఆదేశించారు. కొండపై భద్రతావిధుల్లో ఉన్న డీఎస్పీతో మాట్లాడిన ప్రత్తిపాటి... రద్దీ వేళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దర్శనానికి వచ్చే ప్రముఖుల కోసం భక్తుల్ని ఇబ్బంది పెట్టవద్దని.. ప్రజల తర్వాతే ఎవరైనా అని ప్రత్తిపాటి డీఎస్పీకి స్పష్టంచేశారు.

## జంతువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పశుసంవర్ధక శాఖ ఏడిఏ డాక్టర్ ఎల్ అనిత



**ఆలమూరు,జూలై 6(అఖండ భూమి న్యూస్):** జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలంతా అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ అనిత తెలియజేశారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా వెటర్నరీ ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం తో పాటుగా పెంపుడు జంతువులకు ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని పశు వైద్యశాలల్లో ఉచితంగా ర్యాబిస్ వ్యాక్సిన్స్ వేశారు. సోమవారం సైతం పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం కొనసాగనుందని అనిత తెలియజేశారు. కార్యక్రమంలో పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 07-07-2025

# హామీల అమలు, రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం : ప్రత్తిపాటి

బీహార్లో రూ.400 పింఛన్ ఇస్తుంటే, చంద్రబాబు రూ.4వేలు ఇస్తున్నారు.

నమ్మిన ప్రజల్ని దోచుకోవడంతప్ప మాజీ అవినీతిమంత్రి ఏంచేశారు...

కాస్త ఆలస్యమైనా చంద్రబాబు ప్రజలందరికీ సంక్షేమం అందిస్తారు : ఎంపీ లావు



**చిలకలూరిపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** దేశం గర్వించే నాయకుడు చంద్రబాబని, ప్రజల సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి తప్ప ఆయనకు మరో ఆలోచన ఉండదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఎన్ని ఆర్థిక సమస్యలున్నా.. రాష్ట్రాన్ని గత పాలకులు పూర్తిగా లూటీ చేసినా దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని పథకాలు ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారన్నారు. పట్టణంలోని 6,7,9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు పాల్గొన్నారు. 9వ వార్డులో మున్సిపల్ శాఖ పరిధిలో రూ.40లక్షలతో నిర్మిస్తున్న వెహికల్ షెడ్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన అనంతరం ఇరువురూ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**కూటమిప్రభుత్వం ప్రజల్ని మోసగించదు**

దేశంలో రూ.4వేల పింఛన్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కడేనని, బీహార్లో కేవలం 400 లు మాత్రమే ఇస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ అందరికీ అమ్మఒడి ఇస్తానని చెప్పి మోసగించాడని, కానీ చంద్రబాబు ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం సాయం అందిస్తున్నాడన్నారు. జగన్ లాగా దొంగబటన్లు నొక్కడం.. ప్రజల్ని మోసగించడం ఈ ప్రభుత్వం చేయదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు కూడా ఆర్థిక సాయం చేయనున్నారని, అలానే నిరుద్యోగభృతి కూడా అందుతుందన్నారు. జగన్ ఖజానా ఖాళీచేసినా చంద్రబాబు ప్రజల సంతోషం కోసం ప్రతి హామీని నెరవేరుస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు.

**వాటిని ఇతరులకు కేటాయిస్తాం.**

పేదలకోసం కట్టిన టిడ్కో ఇళ్లను వచ్చే నెలలో వారికి కేటాయించబోతున్నామని, ఇళ్లు పొందిన వారు కచ్చితంగా నివాసముండాలని, అలా లేకుంటే వారికిచ్చిన ఇళ్లు రద్దుచేసి, ఇతరులకు కేటాయిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. అసంపూర్తిగా 1008 ఇళ్లను పూర్తిచేయడానికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరుచేసిందన్నారు. గతంలో తానే కొందరికి ఇళ్లపత్రాలు, తాళాలు అందించానన్నారు.

**దోచుకోవడం తప్పు.. మాజీ అవినీతిమంత్రి చేసిందేమీ లేదు**

తానెవరో తెలియకపోయినా, నమ్మి గెలిపించిన ప్రజల్ని దోచుకోవడం తప్ప.. మాజీ అవినీతి మంత్రి నియోజకవర్గానికి.. ప్రజలకు చేసిందేమీ లేదని ప్రత్తిపాటి చెప్పారు. గత పాలకులు క్షేత్రస్థాయిలో కంటే సోషల్ మీడియా.. ఫ్లెక్సీల్లో బాగా పనిచేశారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. తాను రూ.4వేలకోట్లతో చిలకలూరిపేటను అభివృద్ధిచేస్తే, గత పాలకులు ఐదేళ్లలోనే తన కష్టం మొత్తాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారన్నారు. ఈ ఏడాదిలో వేగంగా బైపాస్ నిర్మాణం పూర్తి చేయించానని, అమృత్ పథకం కింద ప్రజలకు 50 ఏళ్లపాటు తాగునీటి సమస్య లేకుండా పనులు చేయిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**నిరుద్యోగ యువతకు లోకేశ్ తప్పక ఉపాధి కల్పిస్తారు...**

ఆటోనగర్ ను ఏర్పాటుచేసిందేటీడీపీ అని, దాన్ని అభివృద్ధి చేసి కార్మికులకు న్యాయం చేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. చీరాల బైపాస్ నిర్మాణం.. ప్రభుత్వాసుపత్రి... ముస్లిం విద్యార్థినుల కోసం రూ.20కోట్లతో మైనారిటీ పాఠశాల,.. కొండవీడు కోట ఘాట్ రోడ్ తో ఇతర అభివృద్ధి పనులు చేసింది టీడీపీ ప్రభుత్వం తానేనని ప్రత్తిపాటి తెలిపారు. పీ-4లో భాగంగా బంగారు కుటుంబాల కింద పేదల్ని ఆదుకోవడానికి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. పెట్టుబడులు..పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి లోకేశ్ నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించే తీరతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇప్పటికే ఇచ్చిన మాటప్రకారం మెగా డీఎస్సీతో 16వేల టీచర్ పోస్టుల భర్తీ చేశారన్నారు.

**పనిచేసే ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు ఉండవు : ఎంపీ లావు**

చంద్రబాబు నాయకత్వంలో పనిచేసే ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కాస్త ఆలస్యమైనా అందరికీ సుపరిపాలన... అందరి సంతోషమే లక్ష్యంగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. తల్లికి వందనం డబ్బులు పడని వారు ఆందోళన చెందాల్సిన పనిలేదని, 10వ తేదీ తర్వాత రెండోవిడత నిధులు జమ చేయనున్నారని, అప్పుడు కూడా రాకపోతే సమస్యల పరిష్కారానికి స్థానిక సచివాలయాల్ని సంప్రదించాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, ఇనగంటి జగదీష్, షేక్ బాజీ, ఏలూరి తిరుపతయ్య, అరె మల్లి, వార్డు నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

ఈనెల 10వ తేదీన ఏక్ పేడ్ మాకేనామ్

అమ్మ పేరుతో ఒక మొక్క

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో జూలై నెల10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల సభ్యులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా, ఆరోగ్య పురోగతిపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధిలో వారిని భాగస్వామ్యులుగా చేయడం. తల్లిదండ్రులకు వారి పిల్లల యొక్క సామర్థ్యాలు ప్రవర్తన నడవడిక తదితర అంశాలను తెలియజేస్తూ తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడటం కోసం మెగా పేటీఎం నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు అందరూ నూతనంగా అందించిన పూర్తి యూనిఫామ్ తో హాజరు కావలెను. కార్యక్రమ షెడ్యూల్ 9:00 ఉదయం 9:30 ఉదయం తల్లిదండ్రులకు స్వాగతం ఓపెన్ హౌస్ ఫోటోబూత్ తల్లిదండ్రులు పిల్లలతో తరగతులలో కూర్చోవడం 9:30 %- 11:00 %ఒకరి తో ఒకరి చర్చ: హోలిస్టిక్ ప్రోగ్రెస్ %ఛ% ఆరోగ్య కార్డుపై చర్చ మిగిలిన తల్లిదండ్రులకు ఐఎఫ్పి ప్యానల్ ద్వారా వీడియోలు విద్యాప్రసార కార్యక్రమం 11:00 %- 11:20 %తల్లిదండ్రుల పోటీలు (రంగోలీ, మ్యూజికల్ చైయర్స్, టగ్ ఆఫ్ వార్) 11:20 %- 11:30 %ప్రధాన వేదిక పైకి ఆహ్వానం సామూహిక సమావేశం 11:30 1:00 %ావీ%) 1. ప్రధాన అతిథుల స్వాగతం2. మా తెలుగు తల్లికి ప్రార్థనా గీతం 3. తల్లికి వందనం పై నివేదిక 4. పాఠశాల అభివృద్ధి నివేదిక5. ఉత్తమ విద్యార్థుల ప్రసంగాలు 6. తల్లిదండ్రుల ఉపన్యాసం 7. పూర్వ విద్యార్థి ప్రసంగం 8. నో - డ్రగ్స్ - బ్రో విద్యార్థుల కు అవగాహన 9. సైబర్ నేరాలపై అవగాహన.. విద్యార్థి ప్రసంగం

10. ముఖ్య అతిథిసందేశం
11. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు
12. ?? మాకే నామ్ ఏక్ పేడ్ కార్యక్రమం

ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటడం

గ్రీన్ పాస్‌పోర్ట్ ప్రదానం

పర్యావరణ పరిరక్షణపై సందేశాలు

13. ప్రతిజ్ఞ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు %ఛ% అధికారులు
14. వందన సమర్పణ
15. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" %ఛ% అతిథులకు భోజనం ఈ కార్యక్రమం విద్యా వ్యవస్థకు ప్రాణం పోసే విధంగా ఉండి, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పై కార్యక్రమాన్ని అత్యంత ప్రధానమైన బాధ్యతగా గుర్తించి కార్యక్రమం విజయవంతం కావటానికి తగిన ఏర్పాట్లు పాఠశాలలో చేయాలి. జిల్లా అటవీ శాఖ అధికారులు



సూచించిన విధంగా ఎంఈఓ లు నర్సరీ పాయింట్ దగ్గరికి వెళ్లి మొక్కలను ఆయా మండల పాఠశాలలకు నిర్దేశించిన మొక్కల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాలలకు అందజేయాలి ఈ కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలెను ఆయన తెలియజేశారు

# టిడిపి యువ నేత జాస్తి వసంత్ ఏర్పాటుచేసిన సుపరిపాలన తొలి అడుగు ప్రచార వాహనాన్ని ప్రారంభించిన.... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ నూతనంగా తయారు చేయించిన ప్రభుత్వ ఏడాది సుపరిపాలన తొలి అడుగు ప్రచార రథాన్ని ఆదివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని జూడెట్ల బండిలో సమాన స్థాయిలో ముందుకు నడిపిస్తూ తరుణంలో ప్రజలకు తెలియజేయాలని సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని తీసుకుని ఈనెల రెండో తేదీ నుండి 30 తేదీ వరకు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గడిచిన నాలుగు రోజుల్లోనూ 3,000 మందిని స్వయంగా కలిశామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ అధ్యక్షులు, నేను అందరం కలిసి గ్రామాల్లో తిరుగుతూ అందర్నీ కలుస్తూ వారి అభిప్రాయాలు తీసుకుంటున్నామని ఈ సుపరిపాలన కొనసాగించడానికి భవిష్యత్తులో ఏం చేయాలి అనే అంశాన్ని ప్రణాళికలు వేసుకుంటున్నామని ఈ మంచి కార్యక్రమం వల్ల పార్టీకి, ప్రభుత్వానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని ఎంత మంచి కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, గద్దె అబ్బన్న, బస్వా చినబాబు, చింతమనేని చంటిబాబు,ఉండవల్లి బుల్లి రాజు, ఉమ్మన్ని సుబ్బారావు, చంద్రాల పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్ బాబుజగ్జవ,నురావ్

# 38వ,వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త బాబుజగ్జీవన్,రామ్ 38వ, వర్ధంతి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆసార్ సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ బస్టాండ్ సెంటర్ నందుగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజీవన్ రామ్ బీహార్ లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ఆయన బాపూజీ గా ప్రసిద్ధుడని అంతేకాకుండా భారత పార్లమెంటులో 40 ఏళ్ల, పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని కొనియాడారు1935,లో,అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. బీహార్ శాసనసభకు కూడా ఆయన ఎన్నికయ్యారని,కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని ఈ సందర్భంగా వారు తెలిపారు.భారతదేశానికి ఆయన చేసిన సేవలు, అన్ని వర్గాల ప్రజలు సమావ త్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివనివ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రీశైలం మండలం అధ్యక్షులు జ లాది వెంకటయ్య, నిర్వాహకులు నీరు కట్టుధనుంజయ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ దర్శనం చిన్నయ్య, నాగరాజు, శ్రీనివాసులుపలువురు కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లాలం అచ్చిరాజు అకాల మృతి



పలువురు సంతాపం

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెన్నెల పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులుగా పనిచేసిన లాలం అచ్చిరాజు ఆదివారం అకాల మరణం చెందినందిన నాతవరం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు ఆయన తెలుగుదేశం పార్టీ స్థాపించిన కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన అచ్చిరాజు లేని లోటు పార్టీకి ఎంతైనా ఉందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రకాడ సానుభూతి తెలియజేస్తున్నట్లు నాతోరీరు మండలంలో గల నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలిపారు

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త జయ సూర్యతో కలిసి కేసి కెనాల్ కు నీటి విడుదల,





**(నందికొట్కూరు), శ్రీశైలం జూలై 6 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో కలిసి బనకచర్ల కాంప్లెక్స్ నుంచి తెలుగుగంగ, కేసి కెనాల్స్ కు నీటిని విడుదల చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నీటి విడుదలకు విచ్చేసిన శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికి రైతులు, ఎన్డీయే కూటమి నాయకులు, గత ఏడాదికంటే 21 రోజుల ముందుగానే పోతిరెడ్డిపాడు ద్వారా బనకచర్ల నుంచి రాయలసీమకు సాగునీటిని అందిస్తున్నాం, వైసీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, కనీసం గేట్లకు గ్రీసుకు కూడా నిధులు ఇవ్వలేదు.. ఈ ఏడాది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెట్టాం. అని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు,,,

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# ప్రజా దర్బార్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరిగిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు ముఖ్యంగా మన్యం వారి పాలెం నుండి స్థలం విషయంలో మునుపర్తి వీర్రాజు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యనుసంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమం ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు కొత్త కొండబాబు, పోట్రూ కృష్ణ,పోట్రూ రాముడు, మీసాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి వెంకటేశ్వర స్వామి

# ఆలయంలో భారీ అన్న సమారాధన

3000 మందికి అన్నదానం నిర్వహించిన టిడిపి నేత పసుమర్తి కృష్ణ



**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కీర్తిశేషులు స్వర్గీయ పసుమర్తి కోటేశ్వరరావు సూర్యకాంతం పుణ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అధ్యక్షులు పసుమర్తి కృష్ణ ఆర్థిక సహాయంతో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమం కి చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 3000 మంది హాజరై అన్న ప్రసాదం స్వీకరించి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మహా అన్నదానం నిర్వహించామని అధిక సంఖ్యలో భక్తుల హాజరయ్యారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి అన్నవరం ఆలయ కమిటీ సభ్యులు అల్లాడ వెంకన్న, రెడ్డి సుబ్బారావు, యిడుపుగంటి ఆనంద్,యిడుపుగంటి శ్రీనివాసరావు, నందిపాటి రాంబాబు, సుంకవిల్లి ఎల్లయ్య, కంటిపూడి బుల్లయ్య చౌదరి, బద్ది శ్రీను, గొల్లపల్లి ఆదినారాయణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదవులకే వన్నెతెచ్చిన నాయకుడు టిడిపి నేత దివంగత కందులకొండయ్య దొర

టిడిపి నేతలు కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్




**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాజీ డైరెక్టర్, గృహ నిర్మాణ శాఖ మాజీ డైరెక్టర్ దివంగత కందుల కొండయ్య దొర ఐదో వర్ధంతి వేడుకలు గండేపల్లి మండలం జడ్ రాగం పేట, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మురారి గ్రామాలలో గ్రామ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్ హాజరై కొండయ్య దొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత కందుల కొండయ్య దొర ఏ పదవి చేసిన ఆ పదవికి వన్నెతెచ్చిన నాయకుడని గండేపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోర్పు సాయి తేజ, కందుల విజయ్, కందుల వినయ్, కందుల కొండయ్య చౌదరి, కందుల గోవింద చౌదరి, కంటే సురేంద్ర, ఉండవల్లి వరప్రసాద్, కురుకూరి వీర వెంకట చౌదరి, డి గోవిందు, బోండా శ్రీనుబాబు, గద్దె అబ్బన్న, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లి రాజు, ఉమ్మన్ని సుబ్బారావు, చంద్రాల పెద్ద వెంకన్న అధిక సంఖ్యలో కొండయ్య దొర అభిమానులు పాల్గొన్నారు.

# చీడిపల్లి, చల్ది గెడ్డ లో ఆశ వర్కర్లను నియమించాలి

అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి "సుమ్మర్ల సూరిబాబు "డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 6 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అతి మారుమూల పంచాయతీ పరిధిలోగల చీడిపల్లి, చల్దిగెడ్డ గ్రామాల్లో ఆశా వర్కర్లను నియమించాలని వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సూరిబాబు డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో ఆశా వర్కర్ల లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బారిన పడిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు లేకపోవడంతో ప్రాథమికంగా వైద్య సేవలు అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని వీటిని దృష్టిలో ఉంచుకొని గిరిజనుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్, డి ఎం అండ్ హెచ్ ఓ. విశ్వేశ్వర నాయుడు స్పందించి తక్షణమే పై గ్రామాల్లో ఆశా వర్కర్లను నియమించి మారుమూల ప్రాంత గిరిజనులు ఆరోగ్యం కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ పాల్గొన్నారు

# డాక్టర్ చల్లా వారి ముద్దుల మనవడు ఊయల కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు



**ఆలమూరు,జూలై 6(అఖండ భూమి న్యూస్):** ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,మణి దంపతుల కుమారుడు సుధీర్ కుమార్, గౌతు సుబ్రహ్మణ్యం(నాగు),సత్యవేణి దంపతుల కుమార్తె ఆశ ముద్దుల కుమారుడు జస్విక్ 21 వ రోజు ఊయల పండుగ కార్యక్రమం అమ్మమ్మ వారి ఊరు కత్తిపూడి లో శనివారం అత్యంత ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు వచ్చి చిన్నారి బాబు ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ డిసిసిబ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు),వేదనిధి బ్యాంక్ చైర్మన్ గడుగోయల వివేకనందస్వామి,మాజీ ఎడిషనల్ ఎస్పీ పి సోమశేఖర్,ఎమ్మెల్సీ అనంతబాబు విచ్చేసి డాక్టర్ చల్లా ముద్దుల మనవడి జస్విక్ ని ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వర్రావు,రామానుజుల శేషగిరిరావు,చల్లా నానాజీ,చల్లా భూషణం,యెరుబండి ధర్మరాజు,శిరిగినీడి ఆదినారాయణ,తమ్మన సుబ్బలక్ష్మి,ఎలుగు బంటి సాయిబాబు,నల్లా వెంకన్న,వెత్సా నానాజీ,శిరిగినీడి పట్టాభి,డిపిరావు,చల్లా సతీష్,చీపురుపల్లి గణేష్,సామంతుల నాని,చిన్నం హరిబాబు,చిన్నం చిన్న,సామంతుల తాతరావు,సామంతుల నాని,గంధం చంద్రం,కాలా అప్పారావు,చల్లా సూర్యారావు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,చల్లా సూరిబాబు,చల్లా ప్రభ,గంటా వీర్రాజు,చల్లా సత్తిబాబు,తాకాసి ఏసు,తాకాసి సత్తిబాబు,తోరాటి శివ,వెంపల సత్తిబాబు తదితరులు పాల్గొని డాక్టర్ చల్లా ముద్దుల మనవడు జస్విక్ ని ఆశీర్వదించి దీవించారు.

# నాగవరపమ్మకు ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, జూలై 6 (అఖండ భూమి న్యూస్):** సంగం మండలం కోలగట్ల గ్రామంలోని శ్రీ నాగవరపమ్మ తల్లి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో ఆలయ నిర్వహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆలయంలోని గణనాథుడికి పూజలు నిర్వహించి.. అనంతరం శ్రీ నాగవరపమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ విశిష్టత గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయాభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.

## "ఆర్మూర్ ఆర్టీసీ లో అడిషనల్ డిపో క్లర్క్ చేతివాటం..?

-ఫోన్ పే చేస్తే స్పెషల్ ఆఫ్ డ్యూటీలు..?

-లేదంటే డే అవుట్ డ్యూటీలు..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ డిపో క్లర్క్ (ఏడిసీ) బుకింగ్ డ్యూటీ వేయడంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆలస్యంగా తెలిసింది. ఫోన్ పే తన ఫోనుకు కాకుండా, తన బంధువుల ఫోనుకు ఫోన్ పే చేయించుకుని వారికి అనుకూలమైన స్పెషల్ హాఫ్ డ్యూటీలు వేసి, ఫోన్ పే చేయని వారికి వారం రోజులపాటు డే అవుట్ డ్యూటీలు వేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు సమాచారం..? ఈ విషయంపై ఎన్నోసార్లు వెల్ఫేర్ బోర్డు బాక్స్ ద్వారా, వెల్ఫేర్ బోర్డు మెంబర్ కు, డిపో మేనేజర్ కు తెలిపిన ఎలాంటి న్యాయం జరగడం లేదని బయట చెప్పుకుంటున్నట్లు తెలిసింది. వారం రోజులపాటు డే అవుట్ 10 నుండి 12 గంటలు డ్యూటీలు చేసి అలసిపోయి పోతున్నామని, ప్రతిరోజు ఒక డే అవుట్, ఒక స్పెషల్ ఆఫ్ వేయించి మా ఆరోగ్యాలను రక్షించి మాకు సర్వీస్ ఉన్నంతవరకు మా సేవలను ఆర్టీసీ సంస్థకు వినియోగించుకోని న్యాయం చేయాలని, రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం) సోమవారం ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం..

## మాజీ కౌన్సిలర్ కు ఘనంగా సన్మానం

మాజీ కౌన్సిలర్ ని తెలంగాణ టైగర్స్ యువజన సంఘం ఘన సన్మానం...

మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు కామారెడ్డి మున్సిపల్ అరవ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ని సరంపల్లి లో వారి నివాసంలో తెలంగాణ టైగర్స్ యువజన సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఐదు సంవత్సరాలు రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ అనే భేదం లేకుండా ఎవరు వచ్చినా ప్రతి ఒక్క వారికి తేడా లేకుండా పని చేసి పెట్టినాడు. ప్రజలతో మంచిగా అందరితో కలిసి మెలిసి ఉండి వార్డులకు ఏ ప్రాబ్లం వచ్చిన అందర్నీ పిలుచుకొని అందరితో మాట్లాడి అందరి కోరికు మేరకు ప్రాబ్లం సాల్ చేసినారు. ఐదు సంవత్సరాలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రజలకు మంచి పాలన అందించినారు. వారు రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం. వారికి ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు అని తెలంగాణ టైగర్స్ యువజన సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది.

## మాదిగ జాతి చైతన్య ర్యాలీని విజయవంతం చేయండి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పిలుపు





**బెల్లంపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ...నేడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ%శీ%,అలాగే మంద కృష్ణ మాదిగ జన్మ దినాన్ని పురస్కరించుకొని, బెల్లంపల్లి పట్టణ కేంద్రంగా పట్టణంలో వివిధ కార్యమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా మాదిగ జాతి చైతన్య ర్యాలీ,ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ,ఎస్సి వర్గీకరణ సాధించి మాదిగ జాతికి అంకితం చేసిన మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం,మాదిగ జాతిని చైతన్య పరిచే విదంగా భారీ ర్యాలీ కొనసాగిస్తున్నమన్నారు.అందులో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలతో బెల్లంపల్లి పట్టణంలో జరగబోయే కార్యక్రమానికి,బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల ముఖ్యనాయకులతోపాటు, ఇతర ఇతర వర్గాలకు చెందిన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## కమాండెంట్ సెంట్రల్ డిఎస్పీగా కర్నాల రాము

-ఎట్ ది రైట్ ఆఫ్ మిర్దపల్లి..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆలూరు మండలం మిర్ధపల్లి గ్రామానికి చెందిన రాము ఇటీవల సెంట్రల్ గవర్నమెంట్ ప్రకటించిన 2024 గ్రూప్ వన్ ఫలితాల్లో అసిస్టెంట్ కమాండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా ఉద్యోగం రావడంతో మిర్ధపల్లీ గ్రామస్తులు, బంధువులు, కులస్తులు, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శనివారం హైదరాబాద్ లో క్రివీ ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఆధ్వర్యంలో కర్నాల రామును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాముకు బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ బలగాలలో అసిస్టెంట్ కమాండెంట్ పోలీస్ (డి.ఎస్.పి)గా నియమించే అవకాశం ఉంది.

## నియామకమైన క్షత్రియ ఉపాధ్యాయులకు సన్మానం

-సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శవంతమైనదని మిత్రమండలి సభ్యులు ఖాందేష్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, ప్రవీణ్ పవార్, డీజే దయానంద్ అన్నారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని ఖాందేశ్ కాంప్లెక్స్ లో ఆదివారం ఇటీవల నియామకమైన క్షత్రియ సమాజ్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ క్షత్రియ కులస్తులైన యువతీ యువకులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమింపబడడం అభినందనీయమన్నారు. క్షత్రియ విద్యార్థులు, యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ర్యాంకులు సాధించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. వీరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమించబడడం క్షత్రియ సమాజంలోని వారందరికీ గర్వకారణం అన్నారు. అనంతరం నీట్ లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన పవార్ కృపా నక్షత్రతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన విశ్వనాథ్ రాజరాజేశ్వరి, కర్తన్ అఖిల, బోబిడే నాగశ్రీ, ఘటడి గీత, చౌల్ శ్రీనివాస్ (చంటి), వాగ్లే దినేష్, ఖోడె శ్రీనివాస్, గటడి రామకృష్ణ, హజారి జగన్నాథ్ లను పూలమాలలు, శాలువా, మెమొంటో లతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, లోటస్ పాఠశాల కరస్పాండెంట్ పవార్ అంబిక, మిత్రమండలి సభ్యులు జెస్సు ఆనంద్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, షికారి రాజు, బొచ్కర్ వేణు, బారడ్ ప్రవీణ్, సంతని విజయ్, గట్టడి రాజేష్, అల్జాపూర్ రాజేష్, హజారి ఆనంద్, పాల్గొన్నారు.

## ప్రజలకుసుపరిపాలన అందిస్తూ తొలి అడుగుతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలంలో మల్లేపల్లి నీల కుండీల పేట రామాలయం వద్ద నుండి కూటమి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యు లు జ్యోతుల నెహ్రూ పాల్గొని కూటమి పార్టీల శ్రేణులతో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని, చేయవలసిన అభివృద్ధి, వారి సమస్యల మీద ప్రజాభిప్రాయ సేకరణ చేసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సంవత్సరం కాలం లో అవ్వలకు తాతలకు, దివ్యాంగులకు పింఛన్ పెంచి అందించామని,మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తుందని, నిరుద్యోగులకు డిఎస్సి ప్రకటించామని, తల్లికి వందనంతో ప్రతి బిడ్డకు 13 వేల రూపాయలు అందిస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.



నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమా వివరాలను కూడా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్ రావు, కొత్త కొండబాబు, అడబాల



భాస్కరరావు, సుంకవిల్లి రాజు దిడ్డి శ్రీను, సర్పంచ్ గంగరాజు, తెలగ రెడ్డి భద్ర రావు, తెలగ రెడ్డి ప్రకాష్ రావు, చింతపల్లి భద్రరావు, రామకృష్ణ యాదవ్, కొల్లు త్రిమూర్తులు, కలిమి శ్రీను, తలారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి

**ఆత్మకూరు, జూలై 6 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు మండలంలోని పలు పంచాయతీలలో గల కాలనీల్లో ప్రజలకు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా 10 బోర్లు మంజూరు చేయించడం జరిగిందని ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యురాలు, వైఎస్సార్సీపీ ఆత్మకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం నల్లపరెడ్డిపల్లి, కనుపూరుపల్లి గ్రామాల్లో జిల్లా పరిషత్ నిధులు ద్వారా మంజూరు అయిన బోర్లను ఏర్పాటును ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో నీటి సమస్య గురించి జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మకు తెలియచేయడంతో 10 బోర్లు జడ్పీ నిధుల ద్వారా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో మండలంలోని బోయిలచిరువెళ్ల, జంగాలపల్లి, మహిమలూరు, పమిడిపాడు, ఆరవీడు, నల్లపరెడ్డిపల్లి, వాశిలి, బట్టేపాడు, అప్పారావుపాళెం, కనుపూరుపల్లి పంచాయతిలలో అవసరమైన ఈ ప్రాంతాల్లో ఈ బోర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ జడ్పీ నిధుల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఈ బోర్లను సద్వినియోగం చేసుకోవాలని, బోర్లను మంజూరు చేసి జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మకు, ఏర్పాటుకు సూచించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు సుహాసిని, సర్పంచులు దొడ్ల శ్రీదేవమ్మ, రాచగొర్ల ఆదిలక్ష్మమ్మ, ఆర్ బ్ల్యూఎస్ ఏ ఈ సుదర్శన్, పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి



రవికుమార్ రెడ్డి, పెంచల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దొడ్ల వెంకు రెడ్డి, రాచగొర్ల శంకరయ్య, ఎర్రగుంట్ల పెంచలయ్య, చంద్ర ప్రసాద్, శీనయ్య, కనకాద్రి, పాణం పెంచలయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ అక్రమ కట్టడం,వైఎస్ఆర్సిపి నాయకుడిది కాదా

పంచముఖి ఆంజనేయస్వామి గుడి వెనుక భాగంలో బహుళ అంతస్తు కట్టడం ఎవరికీ సొంతం ..?

అక్రమ బహుళ నిర్మాణములుప్రతిపక్ష,వైసిపి నాయకులకుదికాదా?

పంచముఖి ఆంజనేయస్వామి గుడి వెనుక భాగంలో నీటిపారుదలశాఖదికాదా స్థలంలో అక్రమ బహుళ అంతస్తు నిర్మాణం జరపడం లేదా?

యవరికి కనపడకుండా అంతస్తు పైన అంతస్తు కడుతుంటేఇరిగేషన్అధికారులకు ఏమియును పట్టదా '?

సుండిపెంట గ్రామంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు భూ కబ్జాలపై జిల్లా యంత్రాంగం వెంటనే,స్పందించాలి..?

కబ్జాలు నిర్మాణాలు సుండిపెంట గ్రామంలో అడ్డుకట్ట వేయకపోతే అర్ధడుగు స్థలం పంచముఖి ఆంజనేయ స్వామి వెనుక భాగమునకూడాఉండదు..?



**శ్రీశైలం ప్రాజెక్టు జూలై 6 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలమండలంనంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్ని పెంట గ్రామంలో ఇటీవల పంచముఖి ఆంజనేయ స్వామి వెనుక భాగంలో అక్రమ నిర్మాణాలు భూ కబ్జాలు ప్రతిపక్ష,వైసిపి,,నాయకుల అండదండలతో పంచముఖి ఆంజనేయస్వామి,,సమీపంలో నీటిపారుదల శాఖ వారి స్థలాలలో బహుళ అంతస్తుగృహాన్ని ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతులులేకుండా అక్రమ నిర్మాణం చేపడుచున్నారు ఈ నిర్మాణదారుడుకి ఇరిగేషన్ శాఖ జాగాలో అధికారులు అనుమతి లేకుండా ఈ బహుళ అంతస్తు నిర్మాణానికి ఏమైనా అనుమతులు ఉన్నాయా ప్రతిపక్ష,వైసీపీ నాయకులకు బహుళ అంతస్తులు నిర్మించుకునే వారికి, ఒక,రూల్ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారికి నివసించేందుకు ఇల్లు లేక చిన్న చిన్న గృహాలు నిర్మించుకునే వారికిఇంకో రూల్ ఏమైనా వర్తింప చేశారా ఇరిగేషన్ శాఖ,అధికారుల కె తెలియాలి,? ఇరిగేషన్ శాఖ స్థలంలో బహుళ అంతస్తు గృహం నిర్మించే ఈ వ్యక్తికి ఎన్ని ఇరిగేషన్ శాఖగృహాలు ఈ వైసిపి నాయకుడి పరిధిలో ఉన్నాయో ఈ విషయం కూడా అధికారులుపరిగణించాలిఅనంతరం ఈ బహుళఅంతస్తు,నిర్మాణదారుడిపై ఇరిగేషన్ శాఖ, అధికారులు, స్థానిక ఎమ్మార్వో జిల్లా కలెక్టర్,తక్షణమే చర్యలు చేపట్టాలి అని శ్రీశైలం ప్రాజెక్టు స్థానిక ప్రజలు కోరారు,,,

## ఘనంగా మొహర్రం వేడుకలు భక్తులకు శరావత్ పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ దంపతులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** మొహర్రం సందర్భంగా గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించారు. ఫరీద్ పేట్ లో పెద్ద ఎత్తున ఉత్సవాలు ప్రతి సంవత్సరం ననిర్వహించగా ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు.ఫరీద్ పేట్ గ్రామంలో కుల, మాతాలకతీతంగా శనివారం రాత్రంతా మొహర్రం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. పలు గ్రామాల్లో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.మొహర్రం ఉత్సవాల్లో భాగముగా పల్లె రమేష్ గౌడ్ దంపతుల చేతుల మీదుగా శరావత్ పంపిణీ చేశారు. పండగ ఉత్సవాలను ఆదివారం మొహర్రం వేడుకలు



ఘనంగా జరిగాయి. గ్రామాల్లో పీఈ ఊరేగింపులో కుల, మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు. పీర్లను గ్రామాల్లోని వీధుల గుండా ఊరేగించి నిమజ్జనంకు సమీప చెరువులకు తరలించారు. పీర్ల ఊరేగింపు ముందు యువకులు, మహిళలు ఆటా, పాటలతో అలరించారు. పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నా రు. కులమతాలకు అతీతంగా వేడుకలు జరుపుకున్నారు. ఉదయం పీర్ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామాలలో పీర్లను ఊరేగించారు. యువకులు అలావ్ చుట్టూ ప్రదక్షిణలు చేసి పాటలు పాడారు. పీర్లు ఎత్తుకున్నవారు పీర్ల ఊరేగింపులో పూనకాలతో ఊగిపోయారు. భక్తులు పీర్లకు దట్టీలు, ప్యాతాలు సమర్పించారు. సాయంత్రం పీర్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి బట్ట వెంకట రాములు, బట్టెంకి బాలరాజ్ కుల పెద్ద మనుషులు అన్నం బాలరాజా గౌడ్, గోపాల్ రెడ్డి రాజిరెడ్డి, మేకల భూమయ్య, తమ్ముడి స్వామి,సగిడి శివయ్య, కొంపల్లి పెంటయ్య, మల్లెపూల శ్రీకాంత్ గౌడ్, కారంగుల సుధాకర్ రెడ్డి, బట్ట బాల్నర్స్ పల్లె స్వామి గౌడ్ దేవుళ్ళ లక్ష్మీనర్సు, నాయకులు, భక్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అంబేద్కర్ చౌరస్త వద్ద పోస్టర్ విడుదల







**బెల్లంపల్లి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** మోడీప్రభుత్వం కార్మికులప్రయోజనాలకుతోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు.ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్లతో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు.బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు.ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే,ఇన్సూరెన్స్,పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ, ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29




కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు.దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు,కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు,దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ,ఉద్యోగ భద్రత,వేతనాల పెరుగుదల,ఉపాధి,దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో బొగ్గు గని కార్మికులు,కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ జీ ఎల్ బీ కే ఎస్, రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా,టీ ఎన్ టీ యూ సీ,రాష్ట్ర కార్యదర్శి టి. మణి రామ్ సింగ్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,రాష్ట్ర,వర్కింగ్ ప్రెసిడెంట్,నీరటి రాజన్న,ఎస్ జీ కే ఎస్, రాష్ట్ర కన్వీనర్ ఏ.మహేందర్,టీ యూ సీ ఐ,జిల్లా కన్వీనర్ గోగర్ల శంకర్,టీ ఎన్ టీ యూ సీ,నాయకులు మేకల,రాజన్న, బొల్లు మల్లన్న,తదితరులు పాల్గొన్నారు...

## 400 నగరాలకు స్విగ్గీ విస్తరణ
## పది నిమిషాల ఫుడ్ డెలివరీ సేవల విస్తరణ..!




ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ల మధ్య రోజురోజుకు పోటీ పెరుగుతోంది. బెంగళూర్ కేంద్రంగా కస్టమర్లకు ఫుడ్ డెలివరీ సేవలందిస్తున్న యాప్ 'స్విగ్గీ ' తన సేవలను విస్తరిస్తోంది. తన పది నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ 'బోల్ట్' సేవలను దేశంలోని 400 పై చిలుకు నగరాలకు విస్తరిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తొలి దశలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, పుణె నగరాల్లో స్విగ్గీ తన బోల్ట్ సేవలను ప్రారంభించింది. క్విక్ కామర్స్ డార్క్ స్టోర్స్ గల జెప్టో గత నెలలో లిమిటెడ్ ఫుడ్ ఐటమ్స్ తో కేఫ్ బిజినెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరులోనే స్విష్' అనే పది నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్.. బెంగళూరు నగర పరిధిలోనూ, ఇతర ప్రథమ శ్రేణి నగరాల్లో సేవల విస్తరిస్తోంది. ఇందుకోసం ఎసెల్ నుంచి 20 లక్షల డాలర్ల సీడ్ ఫండ్ సేకరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బోల్ట్ సేవలకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని స్విగ్గీ వెల్లడించింది. తర్వాత హర్యానా, తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల పరిధిలో బోల్ట్ సేవలకు కస్టమర్ల నుంచి ఆదరణ ఉందని వివరించింది. తక్కువ సమయంలో తయారయ్యే ఆహార పదార్థాలను మాత్రమే బోల్ట్ కింద డెలివరీ చేస్తామని స్విగ్గీ తెలిపింది. ఈ తరహా ఆర్డర్లకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సంబంధిత రెస్టారెంట్లతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించిది. డెలివరీ బాయ్స్ భద్రతను దృష్టిలో పెట్టుకుని సాధారణ, బోల్ట్ ఆర్డర్ల డెలివరీ గురించి తెలియజేయడం లేదని పేర్కొంది. ప్రస్తుతం రెండు కి.మీ పరిధిలో మాత్రమే బోల్ట్ సేవలను పరిమితం చేశామని, భవిష్యత్ లో విస్తరిస్తామని వివరించింది. ఈ బోల్ట్ ఆర్డర్ల డెలివరీ కోసం డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని స్పష్టం చేసింది.

## ఈ నెల 7న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీలను »meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల, జూలై 6 (అఖండ భూమి) :** ఈ నెల 7న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా »»%meekosam.ap.gov.in%" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో సోమవారం రాష్ట్ర రోడ్డు భవనాలు, సినీ ఆటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటన ఖరారు అయింది.

1. ఉదయం 11:40 గంటలకు జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు - పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను ప్రారంభిస్తారు.
2. మధ్యాహ్నం 12:10 గంటలకు బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు.
3. మధ్యాహ్నం 12:30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మికాంత రావు,జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు.
4. మధ్యాహ్నం 1గంటలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్,పలువురు జిల్లా ఉన్నతాధికారుతో జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారు.
5. మధ్యాహ్నం 1:45 గంటలకు ఇటీవల అకాలమరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు.


## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినందుకు డాక్టర్ పుట్ల అనిల్ కు సన్మానం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 6 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినందుకు గాను కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ల ఆధ్వర్యంలో ఈ రోజు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కానిస్టేబుల్ గా విధులను నిర్వహించడమే కాకుండా కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శిగా తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేసి,కానిస్టేబుల్ గా ఉంటూనే దేశంలోనే అత్యున్నత విద్య అయిన జంతు శాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డిని పూర్తి చేసుకోవడం తెలంగాణ పోలీసు శాఖకి గర్వకారణంగా నిలిచారని అన్నారు.భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్ష వెంకటరమణ,డాక్టర్ వేదప్రకాష్, జమీల్ హైమద్,గంప ప్రసాద్,జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

## వడ్డీ రేట్లు మార్చిన ప్రభుత్వ బ్యాంక్.. డిసెంబర్ 1 నుంచే అమలు.. 5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది?

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంక్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించినట్లు ప్రకటించింది. సవరించిన కొత్త ఎఫ్‌డీ వడ్డీ రేట్లను డిసెంబర్ 1వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చింది. దీంతో గరిష్ఠంగా 7.90 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. మరి గరిష్ఠ వడ్డీ గల టెన్యూర్‌లో రూ.5 లక్షల జమ చేస్తే ఎంతొస్తుంది? లేటెస్ట్ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? అనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నాయి (ధరలను చూడండి) ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన కెనరా బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. రూ.3 కోట్ల లోపుఉండే రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వడ్డీ రేట్లను సవరించినట్లు తెలిపింది. బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం సవరించిన కొత్త వడ్డీ రేట్లను డిసెంబర్ 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది. ఈ సవరణ తర్వాత కెనరా బ్యాంక్ జనరల్ పబ్లిక్‌కు 4 శాతం నుంచి 7.40 శాతం మేర వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 4 శాతం నుంచి 7.90 శాతం వడ్డీ అందిస్తోంది.





### కెనరా బ్యాంక్ లేటెస్ట్ వడ్డీ రేట్లు..

కెనరా బ్యాంకులో 7 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ బ్యాంక్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లకు 5.25 శాతం, 91 రోజుల నుంచి 179 రోజులకు 5.5 శాతం వడ్డీ ఇస్తోంది. 180 రోజుల నుంచి 269 రోజులకు 6.25 శాతం, 270 రోజుల నుంచి ఏడాదిలోపు డిపాజిట్లకు 6.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఒక సంవత్సరం టెన్యూర్ గల డిపాజిట్లపై 6.85 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఎబఇక 444 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్ స్కీమ్ ద్వారా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లలోపు డిపాజిట్లకు 6.85 శాతం, 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు 7.30 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక మూడేళ్ల నుంచి 5 ఏళ్లలోపు డిపాజిట్లపై గరిష్ఠంగా 7.40 శాతం వడ్డీ ఇస్తోంది. ఇదే డిపాజిట్లపై సీనియర్ సిటిజనన్లకు 7.90 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 5 ఏళ్ల నుంచి 10 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై 6.70 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

### రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతోస్తుంది?

కెనరా బ్యాంకులో ప్రస్తుతం మూడేళ్ల నుంచి 5 సంవత్సరాల మధ్య టెన్యూర్ డిపాజిట్లపై గరిష్ఠ వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. జనరల్ పబ్లిక్‌కు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం వడ్డీ అందిస్తోంది. ఇందులో ఒక సాధారణ కస్టమర్ రూ. 5 లక్షలు జమ చేస్తే 5 సంవత్సారల తర్వాత చేతికి అసలు, వడ్డీతో మొత్తం రూ. 6,84,900 వరకు వస్తాయి. ఇక సీనియర్ సిటిజన్లు రూ. 5 లక్షలు జమ చేస్తే 5 ఏళ్ల తర్వాత చేతికి రూ. 6,97,400 వరకు లభిస్తాయి.

## ఊగిసలాటలో మార్కెట్లు!




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## జూలై 10 వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ప్రతినిధి జూలై 06 (అఖండ భూమి) :** జూలై 10 వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో , జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఆదివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులతో, ఎంపిడిఓ లతో, మండల విద్యాశాఖ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,అదే విధంగా ఈ సంవత్సరం జూలై 10 వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము ఘనంగా నిర్వహించాలన్నారు.. నిర్దేశించిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలన్నారు... విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి ఇంచార్జి మంత్రి, మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు... పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... అదే విధంగా మిడ్ డే మీల్స్ కి సంబంధించి జోన్ 4 కి ఒక ప్రత్యేకమైన మెనూ ను కేటాయించడం జరిగిందని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. అందుకనుగుణంగా సరిపడినన్ని బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమం కింద లీప్ యాప్ లో విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారికి మొక్కలు అందచేసి తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. డిఎఫ్ఓ, డ్వామా పిడి లతో సమన్వయం చేసుకొని మొక్కలను రవాణా చేయించుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. ఇందుకు సంబంధించిన ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు...ఈ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు తెలిసేలా మండల స్థాయిలో ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ, ఎంఈఓ లను ఆదేశించారు... జిల్లాలో జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 ను పర్యవేక్షణ చేసేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నంబర్ ను అందరికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. మండలాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను, ఎంపిడిఓ లను, ఏంఈఓ లను ఆదేశించారు... విద్యార్థులకు సంబంధించిన హెల్త్ స్క్రీనింగ్ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ లో హెల్త్ కి సంబంధించిన విషయాలు కూడా రాయాల్సి ఉంటుందన్నారు... మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల పురోగతి పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. జిల్లాలో 10 వ తరగతి పరీక్షల్లో సప్లిమెంటరీ పరీక్షల తర్వాత 89 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు... సమాజం, రాష్ట్రం, దేశం ముందుకెళ్లాలంటే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉండేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. అర్హులైన ఏ ఒక్కరు కూడా తల్లికి వందనం పథకం మిస్ కాకూడదు అర్హులైన ఏ ఒక్కరు కూడా తల్లికి వందనం పథకం మిస్ కాకూడదని కలెక్టర్ తెలిపారు..తల్లికి వందనం పథకం మిస్ అయి ఉంటే, పాఠశాల వారీగా ఏ కారణం చేత తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరలేదు అని లిస్ట్ తయారు చేయాలన్నారు.. వీటిని స్వయంగా ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు పత్తికొండ ఆర్డీఓ లు స్క్రూటినీ చేయాలన్నారు.. ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ లు ఒక టీం గా ఏర్పడి ఈ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. చాలా చోట్ల జాయింట్ ఎల్ పి ఎం సమస్య వల్ల తల్లికి వందనం లబ్ధి కుటుంబం మిస్ అయినట్లు తెలుస్తోందని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్,డిఎఫ్ఓ శ్యామల, డివిఈఓ సుధీర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.




## 'జాబిలమ్మ నీకు అంత కోపమా' ట్రైలర్..

# మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్

తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా సినిమా విడుదల కాబోతోంది. ఇక ఇటీవల విడుదలైన తెలుగు ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండస్ట్రీలో హీరో ధనుష్ క్రేజ్ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. నటనలో కూడా ఓ ప్రత్యేకమైన స్టైల్ ను ఏర్పరుచుకున్న ధనుష్, దర్శకుడిగానూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నాడు. ఇప్పుడు మూడోసారి దర్శకుడిగా వ్యవహరిస్తూ తన క్రియేటివ్ టాలెంట్‌ను మరోసారి చాటేందుకు సిద్ధమయ్యాడు. "జాబిలమ్మ నీకు అంత కోపమా" పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయబోతున్నారు.తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా సినిమా విడుదల కాబోతోంది. ఇక ఇటీవల విడుదలైన తెలుగు ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇందులో హీరో చెప్పిన "జాలీగా రండి.. జాలీగా వెళ్లండి" అనే డైలాగ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి సంబంధించిన మరో విశేషం ఏమిటంటే, ఇందులో ధనుష్ తన అక్క కొడుకు పవిష్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాడు. పవిష్ సరసన అనికా సురేంద్రన్ నటించగా, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, సతీష్, వెంకటేష్, రమ్య రంగనాథన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంతేకాకుండా, ప్రియాంక మోహన్ "గోల్డెన్ స్పారో" పాటలో గెస్ట్ రోల్ చేయడం కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. యూత్‌ను ప్రధానంగా టార్గెట్ చేస్తూ తీసిన ఈ చిత్రంలో సరికొత్త లవ్ గేమ్ ఉన్నట్లు అనిపిస్తోంది. ప్రేమ, భావోద్వేగాలతో పాటు కామెడీ సమపాళ్లలో మేళవిస్తూ తెరకెక్కినట్లు కనిపిస్తోంది. నార్మల్ స్టోరీ లైన్ లోనే కొత్త తరహా ఎలిమెంట్స్ ను హైలెట్ చేసినట్లు తెలుస్తోంది. లవ్ కి, లవ్ ఫెయిల్యూర్ కి మధ్యలో ఉండే ఎమోషన్స్ తో అబ్బాయి ప్రేమకథగా ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పెళ్లిలో అబ్బాయి ఎదుర్కొనే అనుభవాలను డిఫరెంట్ గా చూపించనున్నట్లు అర్థమవుతుంది. నిర్మాణ సంస్థ వుండర్ బార్, ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రూపొందిన ఈ సినిమా ఇప్పటికే తమిళ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పరచుకుంది. ధనుష్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రతి అప్డేట్‌కి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లవ్ స్టోరీలకు కొత్తదనం ఇస్తూ, వినోదాత్మకంగా తెరకెక్కించే ధనుష్ స్టైల్ ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. విడుదలైన ట్రైలర్‌కి అనూహ్య స్పందన వస్తుండటంతో, ఈ సినిమా ధనుష్‌కు దర్శకుడిగా మరొక విజయాన్ని అందిస్తుందనే నమ్మకంతో యూనిట్ ఉంది. గతంలో "పా పాండి"తో కుటుంబ ప్రేక్షకుల మనసు దోచుకున్న ధనుష్, ఇప్పుడు "జాబిలమ్మ నీకు అంత కోపమా"తో యూత్‌ను టార్గెట్ చేశాడు. సినిమాటోగ్రఫీ, సంగీతం కూడా సినిమాకి హైలైట్ అవుతాయని సమాచారం.

# అడవిలో అనుష్క పోరాటాలు అదిరిపోయేలా!

స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ వాస్తవ సంఘటనలు ఆధారంగా ఘాటీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ వాస్తవ సంఘటనలు ఆధారంగా ఘాటీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఆంధ్రా-ఒడిశా బోర్డర్లో జరిగిన ఓయధార్థ సంఘటనాదారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో అనుష్క బాధితురాలి నుంచి నేరస్తురాలిగా మారిన శక్తివంతమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఈ కథలో గంజాయి



అక్రమ రావణా నేపథ్యం కూడా హైలైట్ అవుతుందిట. ఆంధ్రా-ఒడిశా బోర్డర్ అటవీ ప్రాంతంలో చిత్రీకరించిన సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని సమాచారం. దీనిలో భాగంగా అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ , ఛేజింగ్ సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా నిలుస్తాయని అంటున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాల విషయంలో స్వీటీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నటించిందిట. రియల్ లొకేషన్స్ లో రియల్ స్టంట్స్ తో అదర గొడుతుందని సమాచారం. ఈ సన్నివేశాలకు సంబంధించి అనుష్క ప్రత్యేక ట్రైనింగ్ కూడా తీసుకుందిట. ఈ సన్నివేశాల చిత్రీకరణ కు క్రిష్ డూప్ ఫైటర్లను తీసుకుందామంటే? అనుష్క నో చెప్పిందిట. తానే స్వయంగా ఆయా సన్నివేశాల్లో నటిస్తానని చెప్పడంతో ఎలాంటి డూప్ లేకుండా వాటి చిత్రీకరణ పూర్తిచేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. మరికొన్నిసన్నివేశాలు మావోయిస్టుల అడ్డా ప్రాంతమైన దంతెవాడ అటవీ ప్రాంతంలోనూ కొన్నికీలకసన్నివేశాలు చిత్రీకరించారుట. దంతెవాడ అంటే నక్సలైట్ల ప్రాబల్యం గల ప్రాంతం. అలాంటి చోట షూటింగ్ అంటే ? చిన్న విషయం కాదు. కత్తి మీద సాములాంటి వ్యవహారమే. అయినా చిత్రీకరణ విషయంలో క్రిష్ - అనుష్క ఎక్కడా రాజీ పకుండా రిస్క్ లొకేషన్లలో సైతం షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న సినిమా నిర్మాణానంతర పనుల్లో ఉంది. అన్నిపనులు పూర్తి చేసి ఏప్రిల్ 18న చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సినిమా సినిమాకీ లాంగ్ గ్యాప్..


# రీజన్ చెప్పిన మృణాల్

మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. ఏదైనా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. అలా కాకుండా అంతా అయిపోయాక ఎంత చక్కబెట్టాలన్నా మొత్తం శూన్యంలానే కనిపిస్తుంది. ఇప్పుడు హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ది కూడా అదే సిట్యుయేషన్. మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. అయితే మృణాల్ తన సినీ జీవితాన్ని ముందుగా మొదలుపెట్టింది మరాఠీ సినిమాలతో. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పలు హిందీ సినిమాల్లో నటించింది. కానీ తన శ్రమకు తగ్గ ఫలితాన్ని మాత్రం మృణాల్ బాలీవుడ్ లో అందుకోలేక పోయింది. సరిగ్గా అదే టైమ్ లో మృణాల్ కు తెలుగులో సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కింది. సీతారామంలో దుల్కర్ సల్మాన్ సరసన సీత పాత్రలో నటించిన మృణాల్ ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తన నటనతో అందరినీ మెప్పించి వావ్ అనిపించింది. దానికి తగ్గట్టే ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సీతారామం తర్వాత మృణాల్ కు తెలుగులో వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. దీంతో ఇక మృణాల్ మళ్లీ వేరే ఇండస్ట్రీ వైపు చూసింది లేదు. రెండో సినిమాగా నాని తో చేసిన హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ అయింది. అదే టైమ్ లో మృణాల్ కు కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ కు జంటగా ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. కారణాలేంటో తెలీదు కానీ మృణాల్ మాత్రం ఆ అవకాశాన్ని వద్దనుకుంది. కోలీవుడ్ ఛాన్స్ వద్దనుకుని అదే టైమ్ లో మృణాల్ టాలీవుడ్ లో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు మృణాల్ కు కోలీవుడ్ నుంచి మరో ఆఫర్ వచ్చింది లేదు. గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టకపోయినా అమ్మడికి సినిమా అవకాశాలు తగ్గాయనేది మాత్రం వాస్తవం. అయితే రీసెంట్ గా మృణాల్ ను ఎందుకు ఎక్కువ సినిమాలు చేయడం లేదని అడగ్గా, తను చేస్తున్న పాత్రలను ఆడియన్స్ ఆదరిస్తున్నారని అందుకే పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నట్టు మృణాల్ తెలిపింది.



## హీరోయిన్ ఆఫర్ ..

## ముఖ్యమంత్రి కూతురికి 4కోట్లు టోకరా



నిరంతరం సైబర్ నేరాలు, దోపిడీలు, ఘరానా మోసాల గురించి తెలుసుకుని నివ్వెరపోవాల్సిన పరిస్థితి నేటి కాలంలో ఉంది. నిరంతరం సైబర్ నేరాలు, దోపిడీలు, ఘరానా మోసాల గురించి తెలుసుకుని నివ్వెరపోవాల్సిన పరిస్థితి నేటి కాలంలో ఉంది. మోసపూరితమైన ఆఫర్ల పేరుతో నమ్మబలికి కోట్లకు కోట్లు దోచేస్తున్న కేటుగాళ్ల గురించి పోలీసులు ప్రపంచానికి పరిచయం చేస్తుంటే విస్తుపోతున్నాం. ఇటీవల కోఆపరేటివ్ బ్యాంక్ ఆఫర్ల పేరుతో కొందరు మోసగాళ్లు అయిన సినీ నటులు ప్రజల నుంచి కోట్లకు కోట్లు దోచుకున్న వైనంపై కథనాలు ఆశ్చర్యపరిచాయి.ఇప్పుడు హీరోయిన్ ని చేస్తానంటూ మాజీ ముఖ్యమంత్రి కుమార్తెకు 4 కోట్ల మేర టోకరా వేసాడు ఒక ఘరానా మోసగాడు. అతడి లీలలు వినే కొద్దీ విస్తుగొలిపేలా ఉన్నాయి. నా సినిమాలో హీరోయిన్ గా నటించండి. 5 కోట్లు పెట్టుబడి పెడితే సరిపోతుంది.. సినిమాని అమ్మడం ద్వారా నాకు 15 కోట్లు దక్కుతుంది. మీకు ఆఫర్ చేసిన పాత్ర నచ్చకపోతే, తిరిగి సొమ్ముల్ని వెనక్కి ఇచ్చేస్తానని అతడు నమ్మించడంతో మాజీ ముఖ్యమంత్రి కుమార్తె మోసపోయారు. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ నిషాంక్ కుమార్తె ఆరుషి నిషాంక్ నకిలీ హీరోయిన్ ఆఫర్ కారణంగా మోసపోయారు. సినిమా తీసాక మూడు రెట్లు సంపాదిస్తానని డబ్బు వెనక్కి ఇస్తానని నమ్మబలకడంతో ఆమె మోసగాడి చేతికి చిక్కారు. ఆరుషి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్క్రిప్ట్ రెడీ చేసి తనకు నచ్చిన పాత్రను ఆఫర్ చేస్తానని, ఆ పాత్రతో సంతోషంగా లేకుంటే తన డబ్బును 15 శాతం వార్షిక వడ్డీతో తిరిగి చెల్లించేస్తానని కూడా దర్శకనిర్మాతలు హామీ ఇచ్చారు. అయితే ఆశ్చర్యకరంగా ఆరుషికి ఆశించిన పాత్ర దక్కలేదు.. డబ్బు కూడా తిరిగి చెల్లించలేదు. చాలా కాలం వేచి చూసినా ప్రయోజనం లేకపోవడంతో బాధితురాలు మోసపోయానని గ్రహించారు. %రూశ్రీంశీ =ముం% - ప్రియుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చివరి క్షణంలో ఆరుషి డెహ్రాడూన్‌లోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ముంబై నివాసితులు మానసి వరుణ్, వరుణ్ ప్రమోద్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మినీ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారిక పేజీలో చిత్ర బృందం నకిలీ ఫోటోలను ఉంచి, మోసపూరిత ఉద్దేశ్యంతో ఆరుషి ఫోటోలను తొలగించారని కూడా పోలీసులు దర్యాప్తులో తేల్చారు. ఆరుషి తన డబ్బు తిరిగి ఇవ్వాల్సిందిగా వారిని కోరగా, ఆమెను చంపుతామని, కుటుంబ ప్రతిష్టను దెబ్బతీస్తామని వారు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మోసం చూసాక సామాన్య ప్రజలకే కాదు, వీవీఐపీలకు ముప్పు తిప్పలు తప్పడం లేదని, ఆర్థికంగా వారి స్థాయిని బట్టి మోసం స్థాయి బయటపడుతోందని గ్రహించాల్సి ఉంటుంది.

## సలీం కోసం

# అనార్ వెయిటింగ్



తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. షామా శికందర్ పరిచయం అవసరం లేదు. వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ బోల్డ్ %డ% డస్కీ లుక్స్ తో హృదయాల్ని టచ్ చేస్తుంది. తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. చీరలో షామా ముగ్ధ మనోహర రూపానికి యూత్ ఫిదా అయిపోతోంది. షామా ఈ కొత్త లుక్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. దేవదాస్ కోసం ఎదురు చూస్తున్న పార్వతిలా.. సలీం కోసం వెయిటింగ్ లో ఉన్న అనార్ లాగా కనిపిస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సింపుల్ శారీకి డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ పర్ఫెక్ట్ ఫిట్ గా కనిపిస్తోంది. చేతిలో కలువ రేకు బూరె బుగ్గను తాకుతుంటే యథాలాపంగా ఏదో ఆలోచిస్తూ కనిపించింది. షామా ట్రెడిషనల్ లుక్ కి బంగారు వర్ణం డిజైనర్ పరికిణీ, చెవులకు ఆ పొడవాటి జూకా అదనపు ఆకర్షణగా మారింది. ఈ లుక్ చూడగానే విరహంతో వీగిపోతున్న రాణిలా కనిపిస్తోందంటూ కొందరు అభిమానులు పొగిడేస్తున్నారు. యే మేరీ లైఫ్ హై ఫేమ్.. నటి షామా.. జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న సంగతి తెలిసిందే. డేటింగ్ వ్యవహారం ఎలా ఉన్నా కానీ, షామా ఇప్పటికీ బాలీవుడ్ లో అవకాశాల కోసం వేటను ఆపలేదు. సౌత్ సినీపరిశ్రమలపైనా దృష్టి సారించిందని కథనాలొచ్చాయి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559